21.4.56

Reg H 45 Estd 1925
GOLKONDA PATRIKA
HYDERABAD. Dn.

సంపుటి 9 : సంచిక 107
వేజీలు 4 : వెల 0-1-0
హైద్రాబాద్ : శనివారం
21-4-1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

100385

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ:

అస్సాం గవర్నర్‌గా ఫజులలీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20: అస్సాం గవర్నర్ పదవినుండి మే నెల మధ్యభాగంలో రిటైరవుతున్న శ్రీ జయరాందాస్ దౌలత్రాం స్థానే రాష్ట్రపతి డా॥ ప్రసాద్ ఎస్-ఆర్-సి అధ్యక్షుడు సయ్యద్ ఫజులలీని నియమించినట్లు నేడొక రాష్ట్రపతి భవన్ ప్రకటన వెల్వడింది. (యు-పి-ఐ)

పార్టీ భావిగతిపై కమ్యూనిస్టుల్లో తీవ్రంగా అభిప్రాయ భేదాలు

కాశ్మీర్ సమస్య బాగ్దాద్‌కూటమి ప్రాంత శాంతికే భంగమట!

స్వాతంత్ర్యప్రియులంతా తమనే బల పరుస్తారని పాక్ ప్రధాని ప్రకటన

టెహరాన్, ఏప్రిల్ 20

కాశ్మీర్ సమస్య బాగ్దాద్ కూటమి ప్రాంతంలో శాంతి భంగకారకంగా పరిణమించగల సమస్యఅనీ అందువల్ల బాగ్దాద్ కూటమి రాజ్యాల మంత్రులు ఆ సమస్యను క్షుణ్ణంగా అసందిగ్ధంగా చర్చించారనీ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో పాక్ ప్రధాని చౌదరి మహ్మదలీ పేర్కొన్నాడు.

కాశ్మీర్ సమస్య బాగ్దాద్ కూటమి సమావేశంలో సభ్యరాజ్యాలకు పాకిస్థాన్ కాశ్మీర్ సమస్యను భద్రతామండలికి నివేదిస్తుందని చెప్పానని మహ్మదలీ అన్నాడు. మరి ఆ రాజ్యాలన్నీ పాకిస్థాన్‌ను బలపరుస్తామని హామీ యిచ్చాయా అన్న ప్రశ్న కాదు స్వాతంత్ర్యప్రియరాజ్యాలన్నీ పాకిస్థాన్‌నుబలపరచకతప్పదని యిక్కడ పాకిస్థాన్‌ను బలపరచడమంటే విశ్వరాజ్యసమితి తీర్మానాన్ని బలపరచడమేననీ తెలిపాడు. యుద్ధ విరమణ రేఖయే సరిహద్దుగా తీసుకోవాలన్న ప్రధాని నెహ్రూ సూచన ఉద్రేకకరంగాను అంగీకారానర్హంగాను ఉన్నదని మళ్ళీ మహ్మదలీ అన్నాడు. ఇండియా-అధీనంలోఉన్న కాశ్మీర్ ప్రాంతం సరకంలాగాఉందని మహ్మదలీ భావిస్తున్నాడు.

ఆఫ్‌గనిస్థాన్‌కు తమకూ విభేదాలులేవనీ న్యూఢిల్లీ లేఖ అంతర్జాతీయ సరిహద్దులనీ నేడాయన ప్రస్తావించాడు.

బాగ్దాద్ కూటమికి ఇండియా ఆక్షేపణ

బాగ్దాద్ కూటమి రాజ్యాలు టెహరాన్‌లో సమావేశమై కాశ్మీర్ సమస్యను చర్చించినందుకు భారత ప్రభుత్వం ఆ రాజ్యాలకు నిరసన తెలుపవలిచింది.

సీటో రాజ్యాలుకూడా కాశ్మీర్‌ను గూర్చి చర్చ జరిపినప్పుడు భారత ప్రభుత్వం ఆక్షేపణ తెలిపిన సంగతి పాఠకులెరిగినదే.

బాగ్దాద్ కూటమి రాజ్యాలు నిన్న ఒక ప్రకటనలో పాలస్తీనా, కాశ్మీర్ సమస్యల సత్వర పరిష్కారాన్ని కోరాయి. బ్రిటిష్ ప్రతినిధి ఒకరు కాశ్మీర్ సమస్యభారంగురుల్ని బాగ్దాద్ రాజ్యాలు చర్చించలేదని వివరించాడు గాని అనలు ఆరాజ్యాలకు కాశ్మీర్ సమస్యను ప్రస్తావించే హక్కులేనేలేదని భారత ప్రభుత్వం దృఢాభిప్రాయం కలిగిఉంది. (యు పి-ఐ)

వరంగల్‌లో కమ్యూనిస్టుల దౌర్జన్యం

ఇరువురు కాంగ్రెసు వాదులకు గాయాలు

(మా. వి)

వరంగల్లు, ఏప్రిల్ 18

గత 14వ తేదీన కర్రెలు, రాళ్ళు బూని దున్న శివలింగం నాయకత్వమున దాదాపు ముప్పది మంది కమ్యూనిస్టు నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిమిత్తం కంకాయిపాలెం గ్రామంలో పర్యటిస్తూ ఉపన్యసిస్తున్న సమయంలో వారిని కాగా కొట్టినారు. దాని ఫలితంగా పారిపోతూ గ్రామ పంచాయితీ కమిటీ సభ్యుడు మరియు కాంగ్రెస్ కార్యకర్తయగు శ్రీ బాలకృష్ణారెడ్డిగారి కుడి కాలు విరిగినది. మరొక కాంగ్రెస్ కార్యకర్తయగు శ్రీసోమారెడ్డిగారితలపైన బలమైన గాయాలు తగిలినవి.

కంకాయిపాలెం గ్రామ పంచాయితీ ఎన్నికలు 18వ తేదీన జరుగనున్నవని మొత్తం కాలూకాలో కమ్యూనిస్టుల ప్రాబల్యం తక్కువైనందువలన తమగెలుపుకు ఆస్కారం లేని కమ్యూనిస్టులు ఈ గుండా చర్యలకు పాల్పడినట్లు తెల్పినారు. అల్లరి జరిగిన ప్రాంతానికి వెంటనే డి.వై.యస్.పి. మహమ్మద్ ఖాన్ మరియు ఇన్‌స్పెక్టరీఖాన్ నారాయణరావు, కాలూకా సర్కిలు సబ్ ఇన్స్పెక్టరుగార్లు వెళ్ళి పరిస్థితిని అదుపులోకి తెచ్చినారు. గాయపడిన కాంగ్రెస్ కార్యకర్తలు వరంగల్ మహాత్మాగాంధి మెమోరియల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసు విచారణ జరుగుతున్నది. కమ్యూనిస్టులు ఒక మైకు ఫోను, తీక్ష్ణకారును కూడా ధ్వంసం గావించినారట.

ఆత్మహత్య

సికింద్రాబాద్, ఏప్రిల్ 20

మంగళవారంనాడు ఒక 40వంద్ల వ్యక్తి ఆత్మహత్య చేసుకొనబోయి టాంక్‌బండ్‌నుండి హుసేన్ సాగర్‌లోనికి దూకినాడు. అయితే అతడు రాళ్లపైపడి గాయాలకు లోనయినాడు. వైద్యసహాయం వచ్చేలోగా మరణించాడు.

ప్రపంచ బ్యాంక్ ప్రతినిధి వర్గం రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

ప్రపంచ బ్యాంక్ శాఖకు ఆరుగురు సభ్యులుగల తొలి జట్టు నేడు న్యూఢిల్లీకి వచ్చినది. వారు భారతదేశానికి మరిన్ని అప్పు లివ్వడానికిగాను తమ భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకోవడానికి భారత దేశ ఆర్థికాభ్యుదయాన్ని కొలవడానికి ఈ పర్యటనను తలపెట్టారు. ఏప్రిల్ 30 వ తేదీన జట్టు నాయకుడు థామస్ మిక్ క్రిటిక్ వారిని కలుస్తాడు.

యుద్ధవిరమణ ఒడంబడిక

ఇజ్రాయిల్- ఈజిప్టుల మధ్య

టెహరాన్‌లం, ఏప్రిల్ 20

ఇజ్రాయిల్ మరియు ఈజిప్టుయుద్ధ విరమణఒప్పందంచేసుకొన్నవనినేడు యిక్కడ అధికారికంగా ప్రకటించబడింది.

అధికార ప్రకటనలో యిలా వుంది. "ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి డాగ్‌హామర్షెల్డు కోరికపై యుద్ధవిరమణ ఒప్పందానికి ఇజ్రాయిల్ మరియు ఈజిప్టు ప్రభుత్వాలు ఆమోదించినవి. యుద్ధవిరమణఒప్పందంలోని ఆర్టికల్ 2, పేరాగ్రాఫ్ 2 క్రింద ఈ ఒప్పందం సక్రమంగా అమలుజరుప బడుతుంది."

ఆంధ్రలో వాణిజ్య వన్నుల సేకరణ

బడ్జెటు అంచనాలకంటె ఎక్కువగా జరిగిన వైనం

కర్నూలు, ఏప్రిల్ 17

ఆంధ్ర వాణిజ్య వన్నుల మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ మాట్లాడుతూ 1955 ఏప్రిల్‌నుండి 1956 ఫిబ్రవరి మాసాంతం వరకు వివిధ వాణిజ్య వన్నుల క్రింద రావలసిన ఆదాయం చాలచోట్ల 1955-56 బడ్జెటు అంచనాలను అధిగమించి వచ్చినదని తెలియజేశారు.

సాధారణ అమ్మకంపన్ను క్రింద రు. 277,19 లక్షలు సేకరించబడింది. అది బడ్జెటు అంచనాలు రు 280 లక్షలలో 99 శాతిని నూచిస్తున్నది.

రంజాన్ నెలనాళ్లూ హిందూ మిఠాయి అమ్మరాదు!

తూర్పు పాకిస్థాన్‌లో విచిత్రాదేశం

కిశోర్‌గంజ్ (తూ॥పా), ఏప్రిల్ 20

రంజాన్ రోజులలో హిందూ మిఠాయి వర్తకులు తమదుకాణాలు మూసివేయాలని తూర్పు పాకిస్థాన్‌లో ఒక ఆదేశం!

ఎందుకో తెలుసా? హిందువులమ్మే మిఠాయి చూసి నోరూరి ముస్లిములు తమ ఉపవాస ప్రతాన్ని భంగపరుచు కుంటారేమోనని యీ ఆదేశం యివ్వబడ్డట్లు పోలీసు వర్గాలు చెప్పాయి' ఈ ఆదేశంపై ఉన్నతాధికారులకు మిఠాయి వర్తకులంతా మెమోరాండాలు పంపించారు. (యు-పి-ఐ)

రామపాద సాగర్ ప్రాజక్టు

పరిశీలనకు రు. 50 లక్షల మంజూరి

కర్నూలు, ఏప్రిల్, 20

భారత దేశంలోని వరద నివారణ కార్యాలకు కేటాయింపబడిన రు' 117 కోట్లలోనూ కేంద్ర ప్రభుత్వంచే రు. 12.71 కోట్లు మంజూరి చేయబడిన రామాపాద సాగర్ ప్రాజక్టుకు సంబంధించిన ప్రారంభ పరిశీలన ప్రారంభమైనది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు ఈపరిశీలన నిమిత్తం రు. 50 లక్షల్ని కేటాయించడం జరిగింది.

ప్రభుత్వంతో సహకరిస్తూ ముందంజవేయుండని మాత్రం రష్యానుండి సందేశం

పాలఘాట్ సమావేశంలో తమరాజకీయ విధానంపై వాగ్యుద్ధాలు

పాల్ఘాట్, ఏప్రిల్ 20

భారత కమ్యూనిస్టు పార్టీ నాల్గవ మహాసభ నిన్న పాల ఘాట్‌లో ప్రారంభమైనది. దీనికి నాలుగు వందల మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. భారతదేశ వర్తమాన పరిస్థితుల కనుకూలముగా పార్టీ భవిష్యత్కార్యక్రమ విధానములను రూపొందించుకొనుటకు యీ మహాసభ సంకల్పించబడినది.

"పంజరీలు" స్వర్ణాక్షరములు ముఖద్వారమున అలంకృతములైనవి. కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను విశదీకరించిన అనంతరం ముసాయిదా తీర్మానము సభ్యులచే చర్చించబడగలదు. ముఖ్యంగా కేంద్ర పార్టీ ఆధ్వర్యమున రెండు ప్రదర్శనశాలలు స్థాపించబడుతుంది. అందు ఒకదానిలో పంచవర్ష ప్రణాళికా ఫలితములను పటములద్వారా ప్రదర్శించెదరు. రెండవ దానిలో సుందర పటములు, ఆకర్షణీయమైన చార్టుల ద్వారా భారతదేశ స్వాతంత్ర్య పోరాటముల సారాంశమును, దాని ఆర్థిక స్థితిగతులును, నాటి ప్రజా సమితి స్థితిగతులును ప్రదర్శింతురు.

సోవియట్ పార్టీ సందేశం

ప్రపంచ దేశాలలోగల కమ్యూనిస్టు పార్టీలు పంపించిన ఇరువైయొక్క సందేశములు పాలఘాట్ సమావేశంలో నిన్న చదువబడినవి. రష్యా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం పంపించిన సందేశంలో భారతదేశ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గమునకు శుభాకాంక్షల నందిస్తూ, కమ్యూనిస్టు పార్టీ భారతదేశం శీఘ్రగతిని పురోగమించుటకు అన్ని విధాలా దోహదం చేయవలసిందనీ శాంతి, సౌభ్రాతృత్వములను పెంపొందించుటకు సర్వ విధాలా భారత ప్రభుత్వంతో సహకరించవలసిందనీ ఆకాంక్షించింది.

ఆదిలోనే అభిప్రాయ భేదాలు

నేడు కమ్యూనిస్టుపార్టీ నాల్గవ మహాసభ రెండవ రోజు కార్యక్రమం ప్రకారం సమావేశమైన ప్రతినిధుల్లో తీవ్రమైన అభిప్రాయభేదాలు ఏర్పడి వివిధ రాష్ట్రాల ప్రతినిధులు చర్చల సందర్భంలో మూసాయిదాలకు వాగ్వాదాలకు దిగినట్లు తెలియవచ్చింది.

కేంద్రకమిటీ ప్రవేశపెట్టిన పార్టీ రాజకీయ విధానం ముసాయిదాకు అనేక సవరణలు తేబడ్డాయని నేడు ఒక కేంద్రకమిటీ సభ్యుడే చెప్పాడు. కొన్ని ప్రత్యామ్నాయ తీర్మానాలనుకూడా కొందరు ప్రతినిధులు ప్రతిపాదించారట. మరి యీప్రత్యామ్నాయ తీర్మానాలను ప్రవేశపెట్టనివ్వాలా, కూడదా అన్న సమస్యపై తీవ్రంగా వాదోపవాదాలు జరిగి చివరకు నిర్ణయ సాధ్యత 9 మంది సభ్యులుగల సౌహార్దనంఘానికి నేడు వదలబడింది.

పశ్చిమ బెంగాల్‌లో కొన్ని అత్యవసర ఎన్నికల కార్యక్రమాల వల్ల రావీలుపడక అరుణ అసఫలీ మరికొందరు బెంగాల్ కమ్యూనిస్టు ప్రముఖులు పాలఘాట్ సమావేశానికి ఇంతవరకూ రాలేదు.

సోవియట్ పార్టీ కాంగ్రెస్‌పై నివేదిక

ఈనెల కమ్యూనిస్టు ప్రతినిధులు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 20 వ సమావేశానికి హాజరై వచ్చిన తమ నివేదికలో గత సంవత్సరము జాతీయ కాంగ్రెసుపార్టీ జరిపిన కృషిని విపులంగా వివరించారు.

తుడు, ఉప నాయకులుగా శ్రీ వి. రామకృష్ణరావు శ్రీ డి-జి బిందూగార్లు ఎన్నుకోబడ్డారు-

పార్టీ సమావేశ సందర్భమున ప్రధాన కార్యదర్శి శ్రీమూనవీగారు తమ నివేదికలో గత సంవత్సరము జాతీయ కాంగ్రెసుపార్టీ జరిపిన కృషిని విపులంగా వివరించారు.

ఛీఫ్ సెక్రటరీల చర్చలు

ఈ నెల 30న; తర్వాత ముఖ్యమంత్రుల సమావేశం

హైదరాబాదు, ఏప్రిల్ 20

ఆంధ్ర, హైద్రాబాద్, బొంబాయి, మైసూరు ప్రభుత్వాల ఛీఫ్ సెక్రటరీలు నల్గురూ యీనెల 30 వ తేదీన ఇక్కడసమావేశమై రాష్ట్రాల పునర్నిర్మాణం దృష్ట్యా హైద్రాబాద్ ఉద్యోగుల పంపిణీ సమస్యను చర్చిస్తారు.

వీరి చర్చల అనంతరం మే లోపూ జూన్‌లోనో నాల్గు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంకూడా జరుగగలదట.

ఛీఫ్ సెక్రటరీల చర్చలలో ఆర్-జి-డి సమస్యకూడా చర్చకు రాగలదనే తెలుస్తున్నది.

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి అజయఘోష్ నివేదికపై అనంతర్గత చర్చలు జరిపినారు. పాలిట్‌బ్యూరో సభ్యుడు సంబూద్రిపాద్ విలేఖరులతో మాట్లాడుతూ సోవియట్ పార్టీ చర్చల అంశాలను గురించిన అజయఘోష్ నివేదిక ఆధారంగా భారత కమ్యూనిస్టు పార్టీ, తన రాజకీయ విధానాన్ని నిర్ధారించుకోడానికి వీలుంటుందనీ ఇండియాలో 'వ్యక్తిత్వ ప్రభావం' అంటూ ఏర్పడే అవకాశంలేదనీ పేర్కొన్నాడు.

కమ్యూనిస్టుపార్టీ పైఖరి వివరణ

కమ్యూనిస్టుపార్టీ పాలిట్‌బ్యూరో సభ్యుడొకడు నిన్న విలేఖరులతో మాచ్చటిస్తూ జాతీయ ఆర్థిక వ్యవస్థను బలపరచడానికి ప్రభుత్వం తీసుకొనే ప్రతిచర్యనూ కమ్యూనిస్టుపార్టీ సహనశక్తి బలపరుస్తుందనీ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో భాగంగా అమలు జరపడానికి కొన్ని ప్రతిపాదనల్ని చేస్తుందనీ అన్నాడు.

"అయితే వన్నుల దర్యాప్తు కమీషన్ సిఫార్సుల్ని పార్టీ వ్యతిరేకిస్తుంది. ఆ కమీషన్ సామాన్య మానవునిపై వన్నుల భారాన్ని తగ్గించడంగాక హెచ్చిస్తున్నవి. వాటి సిఫార్సుల్ని ప్రణాళికారచయితలు ఆమోదించారు. ప్రజల జీవన పరిస్థితులు పెంపొందించబడి, యితర ఆదాయమార్గాలు అన్వేషించబడే వరకూ సామాన్య మానవుడు అదనపు వన్నుల్ని చెల్లించలేడు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక విషయములో పార్టీ ఈ దృష్ట్యా ఆలోచిస్తుంది" అని అయనన్నారు.

పార్టీ కేంద్ర కమిటీ సమావేశమైనప్పుడు డిటెన్షన్‌లోనున్న నలుగురు బొంబాయి సభ్యులు మినహా మిగిలినవారంతా హాజరైనారు. మాజీ ప్రధాన కార్యదర్శులు శ్రీ పి. సి. జోషి శ్రీ బి. టి. రణదివెలతోసహా ఐదుగురు ప్రత్యేకాహ్వానితులుగా హాజరైనారు.

చైనా, ట్రిస్టే, న్యూజీలాండ్, కెనడా, అల్బేనియా, వియత్నాం, సిరియా, లెబనాన్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, డెన్మార్కు, పోలండ్, ఐర్లాండ్‌లనుండి సభ్యులు చేరినవి.

సుమారు 50 మంది ప్రతినిధులు దేశంలోని అన్ని ప్రాంతాలనుండి వచ్చినిన్న జరుగుతున్న ప్రారంభమైనచర్చలలో పాల్గొంటున్నారు.

పత్రికావిష్కరణం

పాలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, ఎం. ఎల్. ఏ. (ఆంధ్ర) కమ్యూనిస్టుపార్టీ మహాసభ జరిగే కృష్ణపట్నానికి కమ్యూనిస్టు పతాకాన్ని నిన్న ఎగురవేశారు. (యు-పి-ఐ)

అగ్రకూటాలతో చేతులు కలపని సిలోన్ విధానం

త్వరలోరిపబ్లిక్ అవతరణకు ప్రయత్నాలు: గవర్నర్ జనరల్ ప్రకటన

కొలంబో, ఏప్రిల్ 20

సిలోన్‌లో నూతనంగా ఏర్పడిన భండారునాయకే ప్రభుత్వం ఏ అగ్రరాజ్యకూటమితోను చేతులు కలుపబోదని నేడు కొత్త ప్రతిపక్ష పార్లమెంటు సమావేశాన్ని ప్రారంభిస్తూ సిలోన్ గవర్నర్ జనరల్ సర్ అలివర్ గూంటిలెకే ప్రకటించాడు.

త్వరలో సిలోన్ రిపబ్లిక్ స్థాపన విషయాన్ని గూర్చికూడా కొత్తప్రభుత్వం ఆలోచిస్తుందని అతడు చెల్లడించాడు. అన్ని రాజ్యాలతో స్నేహసహకారం; ఇప్పుడు సిలోన్ ప్రతినిధి లేని రాజ్యాలతో రాయబారసంబంధాల ఏర్పాటు; కటునాయకే, ట్రింకామలీల్లోని బ్రిటిష్ స్థావరాల సమస్య; రవాణా పరిశ్రమల జాతీయీకరణ పంచదార, బియ్యం,ఇతర అవసర పదార్థాల ధరలతగ్గింపు ము న్న గు విషయాలన్నింటినీ భండారునాయకే ప్రభుత్వం కూలంకషంగా ఆలోచించగలదనిగవర్నర్ జనరల్ అన్నాడు.

సిలోన్ అధికార భాషగా సింహళీ భాషను అమలుజరిపే చర్యలు తీసుకోబడుతాయి. ప్రపంచ శాంతి పరిరక్షణమే, ఇతర దేశాలమధ్య సుహృద్భావానికి సిలోన్ తన విశ్వరాజ్యసమితి సభ్యత్వాన్ని వినియోగించగలదనికూడా గూంటిలెకే అన్నాడు. (యూ-పి-ఐ)

లేది 21-4-56 శనివారం

సాయంకాలము 6గంటలకు శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయ భవనమునందు "శ్రీరాముని నమకాలికులు" అనుశీర్షికక్రింద రాజర్షి జనక చక్రవర్తిని గురించి శ్రీయుత డా॥ కె. రంగాచార్యులుగారు ఉపన్యసించెదరు.

న్యూయార్కు వత్తి

న్యూయార్కు, ఏప్రిల్ 20		
ప్రారంభ ధర	33.	92
ముగింపు ధర	33.	05

ప్రొ॥ తటవర్తి వీరభద్రుడు వాల్మీకి విశిష్టతపై ప్రసంగించారు. శ్రీ బి. ఆర్. శాస్త్రిగారు ప్రసంగించారు.

బొంబాయి కాల్పుల విచారణ

అనధికార తీర్మానానికి ఓటమి

బొంబాయి, ఏప్రిల్ 20

బొంబాయిలో జరిగిన ఎస-ఆర-సి. కల్లోలాల సందర్భమప్పుడు (నవంబరు 21) సంభవించిన పోలీసు కాల్పులపై విచారణ జరుపాలన్న అనధికార తీర్మానం యీరోజ బొంబాయి శాసనసభలో పెద్ద మెజారిటీతో ఓడిపోయింది.

ముఖ్యమంత్రి మురార్జీ దేశాయి చర్చకు జవాబిస్తూ, కాల్పులకు మరణాలకు ఆత్మరక్షణకుగాను కాల్పులు జరిపిన పోలీసులు కారకులుకారనీ ప్రజల్ని హింసకు రెచ్చగొట్టినవారే కారకులనీ కచ్చిత పరిచారు. (యు-పి-ఐ)

శాసనసభా కాంగ్రెస్ పార్టీ

కొత్త కార్యవర్గం

హైద్రాబాద్, ఏప్రిల్ 20

హైద్రాబాద్ శాసనసభ కాంగ్రెస్ పార్టీ నిన్న సమావేశమై కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొంది. నిరుడుగల కార్యవర్గ సభ్యులే ఈ సంవత్సరంకూడ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు-

శ్రీ మహమ్మద్ అలీ మూసవీ ప్రధాన కార్యదర్శిగా మూడవసారి ఎన్నికయ్యారు. దిగువ వివరించబడినవారు క్రమముగా అయా పదవులకు ఎన్నుకొనబడిరి:

శ్రీ మహమ్మద్ అలీ మూసవీ శ్రీ గోవిందరావు గాయక్వాడ్ గార్లు ప్రధాన కార్యదర్శులు శ్రీ పూల్ చంద్ గాంధి, కోశాధికారి శ్రీ యస్-యల్ నివాస్కర్ ఛీఫ్ విప్ శ్రీ శేషరావు వాగ్‌మారె శ్రీ రతన్ లాల్ కొటేచా, శ్రీమతి రాజమణి దేవి, విప్పులు, శ్రీ పి. పుల్లారెడ్డి, శ్రీ బ్రహ్మారెడ్డి, శ్రీ ఇ. బసప్ప, శ్రీ మిర్జాతుర్ బేగ్, శ్రీ మతి మసూమా బేగమ్, శ్రీమతి ఆశాతాయి బాగ్‌మారె, శ్రీ భగవంతరావుగాధె, శ్రీ గోపాల్ దేవ్ శాస్త్రి శ్రీ ఆర్-వి దేశపాండే, శ్రీ విరూపాక్షప్ప, శ్రీ తులసీరామ్ కంబ్లె, శ్రీనివాసరెడ్డిగార్లు సభ్యులు నాయ

పక్తూన్లపై పాకిస్థాన్ విమానం కూల్చివేత

కొన్నిచోట్ల జాతీయవాదుల విజృంభణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

కేంద్ర పక్తూనిస్థాన్ ప్రాంతంలోని మూసాఖేల్ అను ప్రదేశంలో ఎగురుతున్న పాకిస్థాన్ విమానాలపై పక్తూన్ జాతీయవాదులు కాల్పులు జరుపగా ఒక విమానంకూలి అందులోని అందరూ చనిపోయినట్లు భక్తార్ వార్తసంస్థ తెలుపుతున్నది.

ఈ సంఘటన మార్చి 31న జరిగిందట.

పక్తూన్ జాతీయవాదుల జట్టు మరొకటి కొన్నిచోట్ల టెలిఫోన్ టెలిగ్రాఫ్ తీగల్ని త్రెంపివేసిందనీ ఖోలన్ కనుమదగ్గర ఒక పాకిస్థాన్ సైనిక శిబిరంమీద దాడిచేయడమే గాక కోల్ గూలాంగూర్‌ల మధ్యగల మోటార్ రోడ్‌ను జట్టు చెడగొట్టిందనికూడా భక్తార్ వార్తసంస్థ పోగట్టా ఇస్తున్నది. (యు-పి-ఐ)

సింహళ పార్లమెంటు స్పీకర్

శ్రీ ఇస్మాయిల్ ఎన్నిక

కొలంబో, ఏప్రిల్ 19

శ్రీ హెచ్. ఎస్. ఇస్మాయిల్ సింహళీ పార్లమెంటు స్పీకర్‌గా నేడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

రద్దయిన పార్లమెంటుకు ఆయన డిప్యూటీ స్పీకర్‌గా ఉండేవారు.

నిన్న ఉదయం ప్రతిపక్షాలన్ని సమావేశమై డా॥ ఎన్. ఎం. పేరేరాను ప్రతిపక్ష నాయకుడుగా ఎన్నుకొన్నది.

శ్రీ ఆర్. జి. సేనా నాయకే వ్యాపార, వాణిజ్యమంత్రిగా నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

రామాయణ విశిష్టత

హైద్రాబాద్, ఏప్రిల్ 20

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు నిన్నరాత్రి నిజాం కళాశాల సాలార్జంగ్ హాలులో సంస్కృత విశ్వ పరిషత్తు నిర్వహించిన వాల్మీకి దినోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ రామాయణం ప్రపంచ సాహిత్యంలో ముఖ్యమైనదనీ, దాని నుండి మానవజాతి పురోభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహాన్ని పొందవచ్చునని అన్నారు. రామాయణాన్ని పశ్చిమదేశాలలోని ప్రముఖ వ్యక్తులు, పండితులు ప్రశంసించారని ఆయనన్నారు.

మొనాకో యువరాజు గ్రేస్ కెల్లి వివాహం

మొనాకో, ఏప్రిల్ 20

ప్రముఖ హాలీవుడ్ సినిమాతార గ్రేస్ కెల్లీని యువరాజు రైనర్ వివాహమాడటంతో నేడు మొనాకో యువరాణి అయింది.

సివిల్ పద్ధతిలో కూడ నిన్న వివాహం జరిగింది.

వివాహానికి హాజరైన అతిథులలో బేగం ఆగాఖాన్, మాజీ ఈజిప్టు రాజు ఫరూక్, ప్రముఖనటి గ్లోరియా స్వాన్సన్ కూడ గలరు

రష్యా నాయకులకు లండన్ స్వాగతం

ఉభయదేశాల మైత్రి పెంపొందాలని ఈడెన్, బుల్గానిన్ ప్రసంగాలు

లండన్, ఏప్రిల్ 18

సోవియట్ ప్రధానమంత్రి నికొలాయ్‌బుల్గానిన్, కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి నికితాక్రుశ్చేవ్ నేటిమధ్యాహ్నం లండన్‌విక్టోరియా స్టేషన్ చేరుకొన్నారు. ప్లాటుఫారం పద్ద బ్రిటిష్‌ప్రధాని సర్ ఆంథోనీ ఈడెన్, విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్ విదేశీ రాయబారులు, తదితర ఉన్నతాధికారులు సోవియట్ నాయకులకు స్వాగతమిచ్చారు.

వందగజాల దూరంలోగల మరో ప్లాట్‌ఫారం పద్ద చేరిన పెద్ద జన సమూహం సోవియటు నాయకులు విమానం దిగుతుండగా హర్షధ్వానాలు చేసింది.

విక్టోరియా స్టేషన్ సమీపానికి పైగా మధ్యాహ్నంనుండి మూసివేయబడింది. ఎక్కడా వాహనాలు, తోరణాలు కనిపించలేదు.

సోవియట్ నాయకులు ప్లాటుఫారంపైకి రాగానే కరచాలనం చేసిన ప్రధాని ఈడెన్ స్వాగతప్రసంగం చేశారు. సోవియటు నాయకుల పర్యటన సందర్భంలో ఉభయదేశాలకు వేడుకను కలిగించే సమస్యలు చర్చించబడుతాయని ఈడెన్ అన్నారు. ప్రపంచ శాంతి సౌభాగ్యాలకు సంబంధించిన ప్రశ్నలు కూడ పరిశీలించబడుతాయి.

గత వేసవిలో జెనీవాలో జరిగిన అగ్రరాజ్యాధినేతల సమావేశానంతరం ఎన్నో సంఘటనలు జరిగినవని ఈడెన్ అన్నారు. సోవియటు నాయకులు ఈదేశాన్ని పర్యటించడం యిదే మొదటిసారి అని పేర్కొంటూ "మనకృషితో ఉభయదేశాలు, ప్రజలమధ్య సంబంధాలను పెంపొందింప గలమని ఆశిస్తున్నాను" అనిఆయనన్నారు.

ఈడెన్ ప్రసంగానికి సమాధానంగా బుల్గానిన్ రష్యన్ భాషలో ప్రాముఖ్యమున్న ప్రసంగాన్ని చదివారు. అందులో తమకు స్వాగత మిచ్చిన ఈడెన్‌ను అభినందించి సోవియటు ప్రజలు, ప్రభుత్వం, తమ శుభాకాంక్షల్ని రాణికి, బ్రిటిష్ ప్రభుత్వం, ప్రజలకు అందజేశారు.

"సోవియటు ప్రజలు బ్రిటిష్ వట్ల ఎంతో గౌరవభావాన్ని కలిగి ఉన్నారు. ముఖ్యంగా సంస్కృతి, శాస్త్రం, టెక్నాలజీ రంగాలలో బ్రిటిష్ సాధించినకృషిని అభినందిస్తున్నారు. గత యుద్ధములో ఒకేశత్రువుపై కలసి కట్టుగా ఉభయదేశాలు పోరాటంలో పాల్గొన్న జ్ఞాపకదినాలు యింకా వారి హృదయాలలో నిలిచివున్నవి. బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు తదితర దేశాలతో స్నేహసంబంధాలను పెంపొందించుకొనగలమని ఆశిస్తున్నాము."

"మన ఉభయదేశాల ప్రజల ప్రయోజనార్థం, అంతర్జాతీయ శాంతి పరిపోషణార్థం మనదేశాల మధ్య సంబంధాలు పెంపొందింపబడవలసివుంది.

"గత కొద్దిసూసాలలో అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడానికి కొంతకృషి జరిగింది. కాని యింకా చేయవలసింది చాలవుంది. ఈ బాట చాల దీర్ఘమైనది ప్రయాణం చేయడానికి లేలికయినదికాదు.

"మనదేశాల సాంఘిక రాజకీయ విధానాలు విభిన్నమైనవి. కాని మనం ఒక భూమిపై కలసి జీవించాలనే అంశాన్ని అవగాహన చేసుకొంటే మంచి పొరుగు బారిగా మన సంబంధాల్ని వృద్ధిచేసుకోవడానికి ఈ రాజకీయవ్యవస్థ అవరోధం కాదు.

"ఉభయదేశాల మధ్య వ్యాపారసంబంధాల్ని పెంపొందించుకోవడం ఉభయుల శ్రేయస్కరం. టెక్నాలజీ, శాస్త్రం, సంస్కృతి మున్నగు రంగాలలో సాధించబడిన అభివృద్ధిని ఒకరికొకరు పాలుపంచుకోవాలి. మన ఉభయదేశాల మధ్య శాంతియుత సహజీవనాన్ని పెంపొందించడానికి యిది ఉత్తమ మార్గమని ఆశిస్తున్నాం. సోవియటు యూనియన్ శాంతిప్రియమయిన దేశం" అని బుల్గానిన్ అన్నారు.

ఆ తర్వాత కొద్దినిముషాలకు వారు తాము లండన్‌లో ఉంటున్న కాలంలో బసచేసే క్లారిడ్జెస్ హోటల్‌కు తరలించారు. ఇన సమూహం "శాంతి వర్ధిల్లాలి" "మైత్రివర్ధిల్లాలి" అనే నినాదాలు చేసింది.

దుర్ముఖ నం॥ చైత్ర శు॥ ఏకాదశి
ఉ. 10-24 పూ॥ ఘ. రా. 10-22
ఉ. వ. 6-53 మొ॥ 8-21 వరకు.
తె. వ. 5-26 నుంచి
(నర్వేషాం ఏకాదశి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 ఏప్రిల్ 21
శని వారము

హైద్రాబాదు విభజన సమస్య

అక్టోబరు 1956లోగా హైద్రాబాదు విభజన పూర్తి కావలసియున్నది. అనగా వ్యవధి అయిదు నెలలే కలదన్న మాట. అందుచే ఈ విభజన సమస్యలు మిక్కిలి ప్రాధాన్యం వహించుచున్నవి. ఈసారి శాసనసభ సమావేశములో కూడ ఈ సమస్యే ప్రాధాన్యం వహించినది. విభజనకు ముందు శాసనసభ మరొకమారు మాత్రమే సమావేశము కావచ్చును. అది వీడ్కోలు సమావేశమే కాగలదు.

ఈ సందర్భమున జరిగిన చర్చలలో గడచిన అయిదు సంవత్సరాలలో మహారాష్ట్ర ప్రాంతానికి అన్యాయము జరిగినట్లు, అందుకొరకు ఆ లోటును భర్తీ చేయడానికై రెండవ పంచవర్ష ప్రణాళికలో ఎక్కువ డబ్బును కేటాయించవలసినదని గట్టిగా వాదించుట జరిగినది. శాసనసభలో ప్రతిపక్ష నాయకునితో సంప్రదించి మహారాష్ట్ర ప్రాంతానికి కేటాయించిన డబ్బును నిర్ణయించినామని ముఖ్యమంత్రి గారు సెలవిచ్చిరి. ఇది మహారాష్ట్రులకు న్యాయంగా చెందవలసినదానికన్న కొంత ఎక్కువగానేయున్నది. మహారాష్ట్ర, కర్ణాటకుల ఆర్భాటములచూచి వారిని సంతృప్తిపరచు ప్రయత్నములో తెలంగాణా ప్రజలకు అన్యాయము జరుగగూడదని మేము ముఖ్యమంత్రి గారికి విన్నవించుచున్నాము.

గడచిన సంవత్సరాలలో తమకేదో అన్యాయము జరిగినట్లు మహారాష్ట్రులు ఎలుగెత్తి చెప్పుచున్నారు. కాని నిష్పక్షపాతముగ పరిశీలించినపుడు ఇందులో సత్యములేదని తెలియగలదు. ఏమైనా అన్యాయము జరిగితే అది తెలంగాణమునకే జరిగినదని చెప్పవచ్చు. హైద్రాబాదు శాసనసభలో ప్రతిపక్ష సభ్యులొకరు ప్రసంగించుచు మొదటి పంచవర్ష ప్రణాళికలో తెలంగాణమునకే అన్యాయము జరిగినదని వివరించిరి. కాంగ్రెసు సభ్యులు కూడ కొందరు దీనిని బలపరచియున్నారు. గడచిన కొన్ని సంవత్సరాలలో కీలక స్థానాలు యెక్కువగా మహారాష్ట్రులే ఆక్రమించుట జరిగినది. ముఖ్య పదవులెక్కువగా ఆంధ్రేతరుల హస్తగతమై యుండినవి. ఈ సందర్భములో ఈ సంగతులన్నిటిని త్రవ్వుకొనుటవలన లాభము లేదు. జరిగినదేమో జరిగినది. విభజన సమస్యలు సుహృద్భావ వాతావరణములో పరిష్కారమగుట అవసరము. గడచిన సంవత్సరాలలో మహారాష్ట్రులకుగాని, ఆంధ్రేతరులైన మరెవరికిగాని అన్యాయమేమీ జరుగలేదని నిశ్చయముగా చెప్పవచ్చు. విభజన సమస్యల పరిష్కార సందర్భములో జనాభా ప్రాతిపదికననుసరించుటమంచిది. జనాభా నిష్పత్తిలో అభివృద్ధి ప్రణాళికల డబ్బు కేటాయింపు జరిగినదని చెప్పవచ్చును. జనాభా నిష్పత్తియే సరియైన ప్రాతిపదికయని మేము మనవి చేయుచున్నాము.

త్వరలో ఆంధ్ర, హైద్రాబాదు, మైసూరు, బొంబాయి చీఫ్ సెక్రటరీల సమావేశము హైద్రాబాదులో జరుగనున్నదని తెలియుచున్నది. ఈ సమావేశములో చర్చించనున్న సమస్యలలో మూడు ప్రాంతాలకు ప్రభుత్వోద్యోగుల కేటాయింపు ముఖ్యమైనదిగా నుండగలదని భావించబడుతున్నది. ఇది చాలా ప్రధానమైన సమస్య. సాధారణముగ ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర భాషలు మాతృభాషలుగా గలిగిన ఉద్యోగులను ఆయా భాషా రాష్ట్రాలకు నియమించుట న్యాయమైనపద్ధతి. ఈ మూడు భాషలు మాతృభాషలు కానటువంటి ఉద్యోగులు హైద్రాబాదులో చాలామంది యున్నారు. అట్టివారిని యీ మూడు భాషల జనాభా నిష్పత్తి ప్రకారము యీ మూడు భాషా రాష్ట్రాలకు నియమించుట బాగుండగలదని తోచుచున్నది. స్థాలీపులాకన్యాయముగ యివి కొన్ని సమస్యలు. మరొకసారి వీనిని గూర్చి వివరముగా ప్రస్తావించగలము.

నిమ్న జాతుల సలహా సంఘం

తెలంగాణకు తగు ప్రాతినిధ్యం లేనివైనం

హైదరాబాదు, ఏప్రిల్ 18

సాంఘికసేవా సలహాసంఘానికి షెడ్యూల్డు తరగతుల స్కూలు విద్యార్థుల బోర్డునకు అనధికార సభ్యులను నామినేట్ చేయుటనుగురించి; హరిజన ఎం.ఎల్.ఏ.లు శ్రీయుతులు జి. రామలింగమ్ బి. రాజారావు, కె. నాగన్న నిన్నటిరోజున ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగార్కి, సాంఘికసేవా శాఖా మంత్రి శ్రీ డి.జి. బిందూ గారికి తెలియపరచారు.

ప్రస్తుతము ఈ బోర్డులలో కర్ణాటక, మరాట్వాడా వారు సభ్యులుగా నున్నారని, తెలంగాణజిల్లాల ప్రతినిధులు నిర్లక్ష్యంచేయబడ్డారని సూచించారు. అందుచే ఈ విషయములో కూపీతీసి తగుచర్య తీసికొనవలసిందని కోరారు.

నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం

సింహళ పార్లమెంటు

కొలంబో, ఏప్రిల్ 20

సింహళ పార్లమెంటుకు కొత్తగా ఎన్నికైన సభ్యులు నూతన పార్లమెంటు నిన్న యిక్కడ సమావేశమయినప్పుడు ప్రమాణ స్వీకారం చేశారు.

గవర్నర్ జనరల్ సర్ అలివర్ గూనెతిలేకా నేడు సింహళ పార్లమెంటుకు లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం చేస్తున్నారు.

బ్రిటిష్ నౌకాదళాధిపతిమౌంట్‌బాటన్ నిన్న యిక్కడికి వచ్చిన సందర్భంలో నూతన ప్రధాని భండారు నాయికను కలిశారు. నిన్న రాత్రి ఆయన ప్రధానితో విందు గుడిచారు.

వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం

పార్లమెంటు, అసెంబ్లీలలో సంఖ్యా బలం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

రాష్ట్రాల పునర్నిర్మాణం అనంతరం లోకసభ, రాజ్యసభ, రాష్ట్ర శాసనసభలలో వివిధ రాష్ట్రాలకు ఉండగల సంఖ్యా బలం ఎస్. ఆర్. బిల్లులో యిలా పేర్కొనబడింది:

రాష్ట్రం	లోకసభ	రాజ్యసభ	అసెంబ్లీ
ఆంధ్ర-తెలంగాణ	43	18	301
అస్సాం	12	7	108
బీహార్	55	23	330
గుజరాత్	22	11	154
కేరళ	18	9	126
మధ్యప్రదేశ్	36	16	288
మద్రాసు	41	17	205
మహారాష్ట్ర	40	17	240
మైసూరు	26	12	182
ఒరిస్సా	20	10	140
పంజాబ్	22	11	154
రాజస్థాన్	22	10	176
ఉత్తర ప్రదేశ్	85	34	430
పశ్చిమ బెంగాల్	34	15	228
జమ్ము, కాశ్మీర్	6	4	
కేంద్ర పాలిత రాష్ట్రాలు			
బొంబాయి	5	3	
ఢిల్లీ	4	2	
హిమాచల ప్రదేశ్	3	1	
మణిపూర్	2	1	
త్రిపుర	2	1	

'భూసమస్య పరిష్కరించబడే వరకూ విశ్రమించం'

నగర బహిరంగ సభలో ప్రమాణం

హైద్రాబాద్, ఏప్రిల్ 19

భూదాన కార్యకర్తలలో సహా చాలమంది ప్రజలు నిన్న సాయింత్రం మహిళా కళాశాల ఆవరణలో చేరి భారత దేశంలో 1957 సంవత్సరాంతంలోగా భూసమస్య పరిష్కరించబడే వరకూ తాము విశ్రమించమని ప్రతిజ్ఞగైకొన్నారు.

భూక్రాంతి దినోత్సవాన్ని జరుపడానికి జరిగిన బహిరంగసభలో ఆ ప్రమాణం గైకొనబడింది.

ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణారావుగారు ప్రమాణ స్వీకారాన్ని చేయిస్తూ భూదాన మొక్కటే భూసమస్య పరిష్కారానికి మార్గమని, దానిలో బలవంతమేమీ లేదని అన్నారు.

ప్రభుత్వ శాసనాలలో కూడ నిర్బంధం అనే అంశం ఉంటుందిగనుకను, ప్రజా సహకారం లేనిదే ఏశాసనమూ విజయవంతం కాలేదుగనుకనూ భూదానమే భూ సమస్యా పరిష్కారంలో ఉత్తమ మార్గమని ముఖ్యమంత్రిఅన్నారు. ఈసమస్యను పరిష్కరించడానికి హైద్రాబాద్ ప్రభుత్వం 1950 లోనే కౌలుదారీ చట్టాన్ని ఆమోదించినదని, కాని ఆచట్టంలో లోపాలున్నందున దానివలన అభివృద్ధి ఏమీ జరగలేదనీ అన్నారు.

ఎట్టివిప్లవం రావాలన్నా అది సమాజంలోపల నుండి రావాలనీ, అప్పుడే విప్లవం యొక్క యదార్థ ఆశయం నెరవేరుతుందనీ అన్నారు. ఉన్నవారికీ, లేనివారికీమధ్య వ్యత్యాసాన్ని తొలగించడానికి హింస ప్రయోగించాలా లేదాఅనే అంశం పైన వివాదం ఉంది. ఆచార్య వినోబాభావే సిద్ధాంతంలో నిర్బంధం అనేదిలేదు. వీటి మధ్య ప్రభుత్వ శాసనం ఉంటుంది.

భారత దేశంలో మొదటిదైన కౌలుదారీచట్టం అది పొందవలసిన విజయాన్ని పొందలేదు. ఈ చట్టంలోని లోపాలను భూస్వామి తన ప్రయోజనార్థం వినియోగించుకోవచ్చును.

భారతపౌరు లందరూ భూదానోద్యమ ప్రాముఖ్యమును గుర్తించాలని ముఖ్యమంత్రి ముగింపులో అన్నారు.

ఇంతకు ముందు పబ్లిక్ పర్యాటక మంత్రి డా॥ మేల్కోటే నాయకత్వంలో ఊరేగింపు సాగింది.

కంచర్లకు "తెలంగాణ పితామహ" బిరుదు

హైదరాబాద్, ఏప్రిల్ 20

శ్రీ ఎన్. ఎస్. ప్రకాశ తదితరులు తెలంగాణ - విశాలాంధ్ర పోరాటంలో ముఖ్యపాత్రనిర్వహించినందుకు శ్రీ కంచెర్ల నారాయణస్వామికి "తెలంగాణ పితామహ" అనే బిరుదునిచ్చారు. ఆయన ఈ ఉద్యమ సందర్భంలో లాఠీఛార్జికి కూడ గురైనారు. శ్రీమతి మన్నారాలి ఆయనకు బంగారు పతకాన్ని బహూకరించినది. ఏప్రిల్ 14 వ తేదీన సికింద్రాబాద్ జెంషెడ్ హాల్‌లో జరిగిన బహూకరణోత్సవానికి 600 మంది ప్రజలు హాజరైనారు.

కళాశాలావిద్యార్థుల రేడియో నాటికల పోటీ

హైదరాబాదు, ఏప్రిల్ 20

కళాశాలలు, విశ్వవిద్యాలయములు తత్తుల్యమైన ప్రభుత్వ పరిగణిత సంస్థల విద్యార్థులకొరకై ఆలిండియా రేడియో ఇవ్వబోతున్న నాటికల పోటీకి రచనలు చేరవలసిన ఆఖరు తేది 1956 జూన్ 15 వ తేదీ వరకు పొడిగించబడింది.

పోటీలో పాల్గొనదలచిన విద్యార్థులు ఆలిండియా రేడియో శాఖకు ఏదేని స్టేషనుయొక్క డైరెక్టరునుంచి గానీ అసిస్టెంటు డైరెక్టరునుంచి గానీ పోటీ నియమావళి తెప్పించుకోవచ్చును.

మే 3 వ తేదీనుంచి రెండు వెలకాలంవరకు హైద్రాబాదు రాష్ట్రంలోని వర్తమాన పరిస్థితులను ప్రయోజకర నర్తనముగా రాజప్రముఖ్ ఇందు మూలంగా ప్రకటిస్తున్నారు.

అసెంబ్లీ యునైటెడ్ పీపుల్స్ పార్టీ

నాయకుడుగా శ్రీ ఎం. రామ్‌రెడ్డి ఎన్నిక

హైద్రాబాదు, ఏప్రిల్ 19

శాసన సభలోని యునైటెడ్ పీపుల్స్ పార్టీ (యు. పి. పి-) నిన్న సమావేశమై 1956-57కు శ్రీ ఎం. రామ్‌రెడ్డి (పి. ఎస్. పి.) ని నాయకుడుగా శ్రీఎం. బుచ్చయ్య (పి.ఎస్.పి.) ని ఉపనాయకుడుగా ఎన్నుకొన్నది. శ్రీ టి ఆర్. వీరాస్వామి ప్రధాన కార్యదర్శిగా ఉంటారు. శ్రీశరణ్ గౌడ, శ్యాకురావు నాయిక్, విశ్వనాథరావునూరె, గోపిడి గంగారెడ్డి, ఆర్ పి. దేశ్‌ముఖు, గణపతిరావు కార్యవర్గ సభ్యులుగా ఉంటారు.

శాసనసభలో ద్వితీయ ప్రతిపక్షమైన దీనికిబలం 28ఉన్నది. ఆంధ్రప్రదేశ్ రాజధానినగరంలో కమ్యూనిస్టేతర ప్రతిపక్షంఒకటి సక్రమంగా నిర్వహించబడవలసిన అవసరమున్నదని కార్యదర్శి పేర్కొన్నారు.

ఆర్. ఎస్. నాయక్ అస్తమయం

17 వ తేదీన ఇంగ్లండులో

హైద్రాబాద్, ఏప్రిల్ 19

హైద్రాబాద్ మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆర్. ఎస్. నాయక్ ఏప్రిల్ 17 వ తేదీన ఇంగ్లండ్‌లోని సౌతాంప్టన్ అనుపత్రిలో మరణించినట్లు యిక్కడికి సమాచారం చేరింది.

శ్రీ నాయక్ బారర్ స్టాట్స్ అండ్ సైడ్స్‌కు రాష్ట్ర కమీషనర్. చికిత్సకై అయన గత నూరిచి లో ఇంగ్లండుకు వెళ్ళారు.

జాయింట్ స్టాండింగ్ మిషనరీ పునరుద్ధరణ

మద్రాసు, ఏప్రిల్ 20

మాజీ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ వి. వి. గిరి తంతి తపాలా పనివారల జాతీయ ఫెడరేషన్ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ప్రైవేట్ మరియు పబ్లిక్ రంగాలలో జాయింట్ స్టాండింగ్ మిషనరీని పునరుద్ధరించడానికి అనవసరమైన చోట్ల నిరోధించాలని పరిశ్రమకు సంయుక్త స్టాండింగ్ మిషనరీ కేవలం కాగితంపైనే ఉన్నందుకు శ్రీ గిరి నేడు తన విచారాన్ని ప్రకటించారు.

చాల పరిశ్రమలలో జాయింట్ మిషనరీ యజమానులకు, కార్మికులకు అమలు జరుపబడుతున్నా అది సరిగా పనిచేయడంలేదని శ్రీ గిరి అన్నారు. ఈ విధమైన వ్యవహారాలకు స్వస్తిచెప్పాలని ఆయనన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ

బి. వి. ఎస్సి. ఫలితాలు

హైదరాబాదు, ఏప్రిల్ 20

బి.వి. ఎస్సి(1)(ఎ) ప్రథమతరగతి 75

(బి) ప్యూనయినవారు:

1 3 5 6 10 11 12 13 14 15 16 18 19 21 22 23 27 28 29 31 33 34 35 36 40 42 44 45 46 47 50 51 52 53 54 59 62 63 65 66 67 68 69 70 71 72 73 74 75 79 85 86 89 90 91 92 93 94 96 97 98 102 104.

బి. వి. ఎస్సి (2)

ప్యూనయినవారు:

111 13 14 15 17 18 27 32 39 41 47 50 53 54 55 56 59 60 61 63 68 70 71 76 80 81 82 85 86 87 90 93 94 97 200 2 4 5 9 11 18 19 23.

బి.వి. ఎస్సి (3)(ఎ) ప్రథమతరగతి: 228.

(బి) ప్యూనయినవారు:

229 30 31 33 34 35 36 37 38 41 43 45 46 51 53 54 56 58 59 60.

(సి) కంప్లీటు చేసినవారు:

261 62 63 64 65.

బి. వి. ఎస్సి (4)

(ఎ) ప్యూనయినవారు:

266 67 68 69 70 71 72 73 75 76 77 79 80 81 82 85 86 87 88 90 93

(బి) కంప్లీటు చేసినవారు:

296 298 299.

హిందీ ప్రాథమిక పరీక్షా ఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 20

1956 ఫిబ్రవరిలో జరిగిన దక్షిణ భారత హిందీ ప్రచారసభ "ప్రాథమిక" పరీక్షలో క్రింది నంబర్లు గలవారు హైద్రాబాద్‌నుండివిజయాన్ని సాధించారు.

ప్రథమ శ్రేణి

8610 15 29 32 40 42 46 54 69 91 8714 15 30 42 45 75 76 8813 26 44 57 58 89 8923 48 50 60 61 62 67 80 85 86 90 93 95 97 నుండి 99 9000 10 11 మరియు69.

ద్వితీయ శ్రేణి

8300 01 05 06 09 17 21 23 25 26 30 34 36 38 41 44 45 49 నుండి 51 53 55 నుండి 58 60 62 64 67 70 71 75 నుండి 80 82 84 89 92 నుండి 94 96 97 8701 05 07 09 12 13 18 19 28 29 37 38 40 4647 49 నుండి 51 53 నుండి 55 57 63 నుండి 67 70 77 నుండి 79 85 87 90 94 95 98 8800 01 03 నుండి 05 09 10 12 14 19 31 36 38 41 42 52 నుండి 54 56 59 61 64 నుండి 66 70 నుండి 74 78 నుండి 80 82 84 85 87 94 97 8909 10 14 నుండి 18 20 25 నుండి 27 29 నుండి 32 37 38 40 45 47 49 51 నుండి 53 59 63 64 66 70 72 76 77 79 81 84 87 నుండి 89 91 92 94 95 9001 02 04 నుండి 09 12 నుండి 14 17 22 28 40 52 55 57 62 68 70 71 75 97 మరియు 99.

యుద్ధమేవస్తే ఏవర్గానికి ప్రయోజనం ఉండదు

సోవియట్ కమ్యూనిస్టు నాయకుడు కృశ్చేవ్ ప్రకటన

లండన్, ఏప్రిల్ 20

సోవియట్ ప్రధాని బుల్గానిన్ నిన్న సోవియట్ రాయబారి కార్యాలయంలో జరిగిన విందు సందర్భంలో మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ అధినేత నికితాక్రుశ్చేవ్‌తోపాటు తాను బ్రిటన్‌కు రావడం సోవియట్ యూనియన్‌కు బ్రిటన్ మధ్య నున్న హితత్వాన్ని కల్గించడానికి గైకొనే చర్యలలో ముఖ్యమైనదని అన్నారు. అంతర్జాతీయ ఉద్రిక్తత యిబ్బందుల్ని తొలగించడానికి గైకొనబడిన చర్యగా కూడ శ్రీ బుల్గానిన్ తమ పర్యటనను అభివర్ణించారు.

సోవియట్ నాయకులు, బ్రిటిష్ రాజకీయ వేత్తలుకూడ ఈవిందులో పాల్గొన్నారు. సోవియట్ ప్రధాని బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ ఆరోగ్యాన్ని కోరుతూ బ్రిటన్-రష్యాలమధ్య చాలకాలం క్రితం నెలకొల్పబడిన సంబంధాల్ని పరిపోషించాలని ఆశించారు. చాలసంవత్సరాలవరకూ ఈ స్నేహ సంబంధాలు పరిపోషించబడాలని ఆయనఆశాభావాన్ని వెలిబుచ్చారు. ఉభయదేశాల మధ్య పరస్పర సుహృద్భావం, మైత్రీ సంబంధాలను నెలకొల్పడానికి ఈపర్యటన దోహదం చేయగలదని ఆయన అన్నారు.

బుల్గానిన్ తన ప్రసంగంలో బ్రిటిష్ నాయకులతో తమ చర్చలు బ్రిటిష్-సోవియట్ ప్రజల మధ్య, మొత్తం ప్రపంచంలోనూ శాంతిపరిపోషణకు తోడ్పడుననే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

బ్రిటిష్ ప్రధాని సర్ ఆంథోనీ ఈడెన్ సమాధానమిస్తూ ఈ చర్చలు సత్ఫలితాలనివ్వాలంటే యిట్టి సమావేశాల భవిష్యత్తులో ఉభయదేశాల నాయకులమధ్య తరచు జరుగుతుండాలని అన్నారు. తాను తనమంత్రులూ సోవియట్ నాయకుల్ని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామనున్నారు. చర్చలు నిర్మాణాత్మకంగా ఉండాలని కూడ ఆయన ఆశించారు.

కృశ్చేవ్ లేచి బుల్గానిన్ ప్రసంగాన్ని బలపరిచారు. సోవియట్-బ్రిటిష్ సంబంధాలను పెంపొందించాలనే నిర్దిష్ట ఆశయంతో తాము సోవియట్ యూనియన్‌కు వచ్చినట్లాయనన్నారు.

తాను, బుల్గానిన్ తమ పర్యటన సందర్భంలో బ్రిటిష్ నాయకులు ఎదుర్కొంటున్న యిబ్బందుల్ని గుర్తించామని కొందరు కన్సర్వేటివ్‌లు, కార్మిక సభ్యులు తమపర్యటనను వ్యతిరేకంగాఉన్నారని ఆయనన్నారు. రాజకీయ వేత్తలలో అభిప్రాయ భేదాలుండటం సహజమేనని ఆయనన్నారు.

తమ బ్రిటన పర్యటన సత్ఫలితాలను సాధించగలదని తామునమ్ముతున్నట్లు ఆయనన్నారు. లండన్ పౌరుల ముఖంలో కనిపించిన స్వాగత సన్నాహానికి తాముముగ్ధులమైనామని ఆయనన్నారు.

లండన్ మాస్కోకు కొద్దిగంటల విమానయానపు దూరంలో మాత్రమే ఉన్నదని ఆయనన్నారు.

యుద్ధంవలన ఏవైపుకూ ప్రయోజనం కలగదని, యుద్ధమేవస్తే చాల వినాశమే సంభవిస్తుందని కృశ్చేవ్ అన్నారు. యుద్ధాన్ని నివారించి అంతర్జాతీయఉద్రిక్తతను తగ్గించడానికి శక్తికొలదీ ప్రయత్నంజరగాలని ఆయనన్నారు.

బ్రిటిష్ కార్మికపక్ష నాయకుడు గైట్ స్కెవ్ ప్రసంగిస్తూ కృశ్చేవ్ హృదయపూర్వకంగా చేసిన ఈప్రకటన సోవియట్ బ్రిటన్ దేశాలమధ్య మైత్రిని పెంపొందించడానికి దోహదం చేయగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. అందువలన కార్మిక పక్షప్రతిపక్షం ప్రస్తుత చర్చలు తగు ఫలితాలను సాధించలేకుంటే బ్రిటిష్ కన్సర్వేటివ్ ప్రభుత్వాన్ని, సోవియట్ ప్రభుత్వాన్ని కూడ విమర్శిస్తుందనిఅన్నారు. సోవియట్‌నాయకులతో ఈ చర్చలు అన్నివిధాల విజయవంతం కావాలని తానుకోరుతున్నానని ఆయనన్నారు.

ప్రాంతీయ భాషమ నేర్వడం అవసరం

పునర్నిర్మించబడిన రాష్ట్రాలలోని ప్రజలకు డా॥ చెన్నారెడ్డి ఉద్బోధ

హైద్రాబాద్, ఏప్రిల్ 20

వ్యవసాయమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డిగారు మొన్న సాయింత్రం పాయింట్ జార్జి గ్రామర్ పాఠశాల వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ యిప్పుడు రాష్ట్రాలు భాషా ప్రాతిపదికపై పునర్నిర్మించబడుతున్నది కాబట్టి ప్రాంతీయ భాషకు తగు ప్రాధాన్యం యివ్వబడాలని అన్నారు.

ఈపాఠశాల రాష్ట్రంలోని విద్యాసంస్థలన్నిటికంటే ఉత్తమమైనదని ఆయనన్నారు. మారిన దేశ పరిస్థితుల కనుగుణంగా యీ సంస్థ వ్యవహరించాలని అన్నారు. భవిష్యత్ వ్యవస్థలో ఎవరు ఏభాషా వర్గానికి చెందినా ప్రాంతీయ భాషను నేర్వడం అవసరం. తెలుగును నాల్గవ తరగతిలో ప్రవేశపెట్టడానికి పాఠశాల అధికారులు నిర్ణయించినందుకు మంత్రి హర్షం ప్రకటించారు.

విద్యార్థులలో క్రమశిక్షణలేమిని ప్రస్తావించి విద్యార్థులు తమ పరిసరాలలోని జీవితం నుం. పారిపోరాదంటూ వారు క్రమశిక్షణను పరిపోషిస్తూ సంతాత్మకంగా తమ వ్యవహారాలను నిర్వహించుకోవాలి. ఇటీవల విద్యార్థులు తగ్గిపోయిందనే అభిప్రాయంతో తాను ఏకీభవించనని డా॥ చెన్నారెడ్డిగారన్నారు. ప్రిన్సిపాల్ పి. క్లేరన్సు పాఠశాల నివేదిక సమర్పించారు.

నూతన రాష్ట్రాల ఉద్యోగాలు

సమీకరణకు త్వరలో కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

పునర్నిర్మించబడిన రాష్ట్రాలలో ఉద్యోగాల లీనీకరణ సమస్యను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం త్వరలో ఒక కమిటీని నియమించవచ్చునని తెలుస్తున్నది.

ఈకమిటీ లీనీకరణకు కొన్ని సూత్రాలను రూపొందించుకొని ప్రశాంతంగా ఆ పని జరిగేటట్లు చూస్తుంది.

క్రమేణా వేతనాల సమీకరణ జరగాలని ఎస్. ఆర్. సి. చేసిన సిఫారసులు అమలు జరుపబడుతాయి.

వివాహాలు మొదలైన శుభ కార్యములకొరకు
రంగురంగుల నూతన వస్త్రాలను కొని ఆనందించండి

బనారస్, బెంగుళూరు, కంచి, పెద్దాపురం- క్రేప్, జార్జెట్ చీరెలు, కన్నులు మరియు గుంటూరు, గద్వాల, వెంకటగిరి, సేలం, మధుర, కోయంబత్తూరు, ఇత్యాది గ్రామాదుల చీరెలు, మిల్లు, బిన్ని, పులన్, కోటింగ్ షర్టింగ్‌ల రకాలు.

సరసమైన ధరలపై విక్రయించబడును. దయచేసి
ఒకసారి సందర్శించ ప్రార్థన.

ఇట్లు
నీలకంఠ్ నరసింలు
బట్టల వర్తకులు, కోఠివద్ద, సుల్తాన్ బజార్,
A. A



రోగిష్ఠులకు శుభ వార్త.
(హామ్‌దర్ద్ తిబ్బీ బోర్డు)

ఇతర చికిత్సల వల్ల లాభము పొందని నిరాశా రోగిష్ఠులు, మా హామ్‌దర్ద్ బోర్డుకు వచ్చి పరీక్షించుకొనుడు. మేము అనేక రోగుల సలహానుసరించి మా బోర్డు ద్వారా పరీక్షించుకొను ఏర్పాటు చేసినాము. ఈ బోర్డు వారమునకొక తూరి ప్రతి శనివారము ఉ॥ 9 నుండి డి 1 గం॥ వరకు ఉచితముగా రోగుల పరీక్ష చేసి సలహా ఇవ్వగలదు.

ఏజన్సీ హామ్‌దర్ద్ దవాఖానా ఢిల్లీ.
త్రూప్ బజార్, మోజ్జంజాహీ మార్కెటు వద్ద
హైద్రాబాద్ (దక్షిణ)

సంయుక్తమహారాష్ట్ర సత్యాగ్రహం

మరాట్వాడా కమ్యూనిస్టుల నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 18

బొంబాయి నగరము మరాట్వాడాలో కలియకూడదు అన్న కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకముగా తమ నిరసనను మేనెల మొదటి వారములో మరాట్వాడా కమ్యూనిస్టునాయకులు సత్యాగ్రహం చేయనున్నారు.

మరాట్వాడా సంయుక్త మహారాష్ట్ర పరిషత్తు ఆదేశాను సారంగా మరాట్వాడా. జిల్లాలలో ఏప్రిల్ 16వ తేదీనుండి సత్యాగ్రహములు ప్రారంభింప బడినవి.

హైదరాబాద్ శాసనసభ ప్రతిపక్షనాయకుడు శ్రీ వి- డి- దేశపాండే నాందేడ్ జిల్లా సత్యాగ్రహులకు మరాట్వాడా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ చంద్రగుప్త చౌదరి ఔరంగాబాద్ జిల్లా సత్యాగ్రహులకు శ్రీ రామారావు అర్గోన కర్ భీడ్ జిల్లా సత్యాగ్రహులకు ఉస్మానాబాదు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ శ్రీనివాసపాంకార్, ఉస్మానాబాదు సత్యాగ్రహులకు నాయకత్వం వహిస్తారు.

ఈ నాయకులందరు సత్యాగ్రహులతో న్యూఢిల్లీలోని పార్లమెంటు భవనానికి ఎదురుగా సత్యాగ్రహము చేయుటకు నియమించిన తేదీన కలిసికొంటారని తెలియుచున్నది.

నిరుద్యోగుల సమస్యలు

పరిష్కారానికి మార్గాన్వేషణ

హైద్రాబాద్, ఏప్రిల్ 18

మాజీమంత్రి శ్రీ వి- బి- రాజు; షుక్రుమ్ మొహియొద్దీన్; ఎం- ఎల్- ఏ; నయ్యద్ మహమ్మద్ అలీమొనవీ ఎం- ఎల్- ఏ; అక్బర్ అలీఖాను ఎం- పి; అహమ్మద్ మొహియద్దీను ఎం- పి; ఎస్- చెన్నారెడ్డి ఎం- పి- వి- కె- రావు ఎం- పి; డా॥ రాజ బహద్దూర్ గౌడ్ ఎం- పి- కలిసి ఒక సమష్టివిజ్ఞప్తి ప్రకటనలో నిరుద్యోగ సమస్య ప్రజలను ఆందోళన పరస్తున్నదని,సూచించారు- ఉద్యోగములు 1954 సంవత్సరములో 8505 మందికి కల్పింపబడినాయని, 1955 లో 7966 వరకు తగ్గాయనీ; ఎంప్లాయిమెంటు ఆఫీసులో 1954 లో 44,546 పేర్లు రిజిస్టరీ చేయబడ్డాయనీ, 1955 లో 56,119 వరకు ఎక్కువగా రిజిస్టరీ చేయబడ్డాయనీ పేర్కొన్నారు- ఈ సమస్యపై వివిధ మార్గాల ద్వారా పరిశీలనలు చేయాలనీ, ఈ విషయములో రెండు కార్పొరేషన్ లు సహాయము అవసరముంటుందని సలహానిచ్చారు-

(1) అందులో ఒక కార్పొరేషను భవన నిర్మాణాల పనులను, తదితర సివిల్ పనులను నిర్వర్తిస్తూ ఉండాలి. దీనికి సంబంధించిన బిల్లు హైదరాబాదు శాసన సభముందున్నది. (2) పారిశ్రామిక పరిశ్రమలకు ఒక కార్పొరేషన్ ఉండాలని సూచించారు. వ్యాపార విషయములలో కట్టుదిట్టములు చేయుటకు కార్పొరేషనుకు సర్వ స్వతంత్రాన్ని ఇచ్చి, అధికారుల రెడ్ టేపిజమును అరికట్టాలని కోరారు. ప్రభుత్వము వారు కార్పొరేషన్‌కు ప్రారంభములో ఇచ్చుచున్న మూలధనాలను ప్రతి సంవత్సరం ఇస్తూ ఉండాలని కోరారు. ఇటువంటి కార్పొరేషన్ల స్థాపనకు రాష్ట్రంలో కొద్ది పెట్టుబడి పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వము గ్రాంటుచేసిన 20 కోట్ల రూపాయలు వినియోగించవచ్చునని సూచించారు. ఈ విషయమునకు ఒక కోటి రూపాయలు వినియోగించుటకు అనుమతి యివ్వాలనీ, కార్పొరేషనుకు రాష్ట్ర ప్రభుత్వమువారు ఇచ్చు 50 లక్షల రూపాయలనుండి ఒక కోటి రూపాయలమర్యాలో సహాయపడుతూ ఉండాలని కోరారు- కృంగిపోయినటువంటి పరిశ్రమలను ఆదుకొంటూ నవీన పరిశ్రమలను ఏర్పాటు చేయుటకు ఈ కార్పొరేషన్ సహాయ పడుతుందని పేర్కొన్నారు- శిక్షణ విద్యార్థులు తీసికొంటోయిన ప్పటికీ, కార్పొరేషన్ వారు శిక్షణ ఇస్తారనీ సూచించారు.

హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగ రావుగారునిన్న ఆదిలాబాద్ పర్యటనకు బయలుదేరినారు. వారు తిరిగి హైద్రాబాద్ 25వ తేదీన చేరుకుంటారు.

సంక్షిప్త వార్తలు

హాయిద్రాబాదు హైకోర్టు

హైద్రాబాదు, ఏప్రిల్ 18

హైద్రాబాద్ హైకోర్టు వేసంగి సెలవులు నిమిత్తమై ఏప్రిల్ 23 వ తేదీనుంచి జూన్ 10 వ తేదీవరకు మూసివేయబడును. ముఖ్యమైనపనులను, దరఖాస్తులనుగురించి పరిశీలించుటకు రోజు విడిచి రోజు వెకేషన్ బెంచీలు పనిచేయును. హైకోర్టు ఏప్రిల్ 23 వ తేదీ మొదలుఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నము 1 గంటవరకు పనిచేయును. వేసవి కాలము కనుకపైన సూచించిన సమయముల పకారము మేనెల చివరి వరకు పనిచేయును.

బాలిక హత్యా నేరానికి యావజ్జీవ శిక్ష

హైద్రాబాద్, ఏప్రిల్ 18

ఒక తొమ్మిది సంవత్సరాల బాలికను హత్యచేసిన నేరంపై కరీంనగరం సెషన్స్ జడ్జిచే విడువలచేయబడిన తిమ్మగోవయ్యకు డా॥ సాదత్ అలీఖాన్. ఎల్- కుమరయ్యలతో కూడిన హైకోర్టు డివిజన్ బెంచి నేడు యావజ్జీవ ఖైదు శిక్షను విధించినది-

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 1954 ఫిబ్రవరి 22 వ తేదీన వత్రమ్మ అనే 9 ఏండ్ల బాలిక యింటినుండి అదృశ్యమై తొమ్మిది రోజుల అనంతరం ఆమె మృతదేహంకనిపించినది- ముద్దాయి గోవయ్యఆబాలికను అనునయించి జొన్న చేనులలోనికి గొనిపోయి రు- 30) విలువగల ఆభరణాలను అపహరించి ఆమెగొంతుకోసినాడు. ఆ తరువాత ఆభరణాలు ముద్దాయి యింటదొరికినవి-

డా॥ శెట్టిపై ఆరోపణ

హైదరాబాదు, ఏప్రిల్ 18

పిటీషన్స్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పంపన గౌడ, కెటర్నరీ శాఖ డైరక్టరు డా॥ కె. ఎస్. శెట్టిమీద ఆరోపణలనుచేస్తూ శ్రీ కె. పాపారెడ్డి ఎం. ఎల్. ఏ. ఇంకా 11 మంది సభ్యులుకలసి హైదరాబాదు రాష్ట్రీశాసనసభకు సమర్పించిన నివేదికను సమర్థించారు. నియమములను అనుసరించినటువంటి పిటీషనును సభ్యులందరకు తెలియవరచాలని నివేదికలో పేర్కొనబడింది.

ఈ పిటీషనులో, డైరక్టరుయొక్క అసమర్థత, పరిపాలనాలోపం, పక్షపాతము, బంధుప్రీతి, అవినీతిగాను ప్రవర్తించాడని ఆరోపించారు. డైరక్టరుయొక్క పుట్టిన తేదీ తప్పుఅని కూడ ఆ పిటీషనులో సూచించారు.

రాష్ట్రీ ప్రవీణా విద్యాలయం

హైద్రాబాద్, ఏప్రిల్ 20

హైదరాబాదు హిందీ ప్రచార సంఘ కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయ శర్మ యిలా వ్రాస్తున్నారు:-

"హైదరాబాదు పట్టణంలో హిందీ ప్రచార సంఘ కార్యాలయ భవనమున 56 మే 16 వ తేదీనుండి ప్రవీణ విద్యాలయమును ప్రారంభించి నడుపుటకు నిర్ణయింపబడినది. ఈ విద్యాలయములో ప్రాచీన ఆధునిక హిందీ సాహిత్యములు, భాషా విజ్ఞాన శాస్త్రములు బోధింపబడును దక్షిణ భారత హిందీ ప్రచారసభ వారి విశారద లేక దానితో సమమైన పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు ఈ విద్యాలయంలో చేరవచ్చును. అందుకు ప్రత్యేకముగా నిర్ణయింపబడిన ప్రార్థన పత్రములను పూర్తి చేసి విద్యాలయమున చేరగోరువారు మే 7 వ తేదీలోపల సంఘ కార్యాలయమునకు పంపవలెను. వివరములకు హైదరాబాదు హిందీప్రచార సంఘం 327 కెనిడెన్సీ రోడ్డు, హైదరాబాదుకు వ్రాయవలెను".

సి' బాదు కార్పొరేషన్ వార్షిక సమావేశం

సికింద్రాబాద్, ఏప్రిల్ 18

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ తృతీయవార్షికమహోత్సవం బోయిగూడ అంటువ్యాధుల ఆసుపత్రిలో ఏప్రిల్ 16వ తేదీన జరిగింది. కార్పొరేటర్లు, ఉద్యోగులు, పనివారలు స్వేచ్ఛగా కలసిపోయి ఆటల పోటీలలో పాల్గొన్నారు- స్త్రీలు, స్థానిక ప్రజలకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి- త్రాడులాగే పోటీలో కార్పొరేటర్లపై ఉద్యోగ బృందం విజయాన్ని సాధించినది- నృత్య, సంగీత కాలక్షేపంకూడ జరిగింది. వింధు అనంతరం మేయర్ శ్రీజి సాంబయ్య బహుమతుల ప్రదానం కావించారు.

కూచిపూడి ఆర్యసమాజ మహోత్సవం

హైద్రాబాద్, ఏప్రిల్ 18

గుంటూరు జిల్లా కూచిపూడిఆర్యసమాజం 16 వ వార్షికోత్సవం ఏప్రిల్ 21, 22 తేదీలలో జరుగుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పండితులు హాజరవుతారు.

హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ఏప్రిల్ 21 వ తేదీన వైదిక ధర్మోద్ధరణపై ప్రసంగిస్తారు. ఆంధ్రరెవిన్యూ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగూడ పాల్గొంటారు.

సి' బాదుకార్పొరేషన్ ఎన్నికలకు పి. ఎస్. పి. పోటీ

సికింద్రాబాదు, ఏప్రిల్ 18

సికింద్రాబాదులో సివిల్ ఎన్నికలకు నిలబడు శ్రీయుతులు బి ఎస్. బి గిరి, కె- సోమయాజులు, ఎల్- బాబూరావు, ఎల్- సత్యనారాయణమూర్తి, ఎ- అలెగ్జాండరులతో బాటు పి-ఎస్-పి- వారిని ఎన్నికలకు నిలబెట్టు సభ్యులనుఎన్నుకొనుటకు సికింద్రాబాదుజిల్లా పి-ఎస్-పి-కార్యవర్గ సంఘం 16వ తేదీన శ్రీడి. హనుమంతరావు అధ్యక్షతన సమావేశము జరిగినది. శ్రీజె-వెంకటేశంఎమ్-ఎల్-ఏ కన్వీనర్‌గాను, శ్రీకె.ఆర్-అచ్చయ్య ఎక్స్-అఫీషియో సభ్యుడుగాను, బోర్డు కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు-

ఈ కార్యవర్గ సమావేశములో ఎన్నికల ప్రణాళికను తయారుచేసి, సివిల్ ఎన్నికలనుగురించి నగరములో చిన్నచిన్న కార్యక్రమములు జరిపించుటకు నిశ్చయించినది-

పార్టీయొక్క కనిష్ఠ కార్యక్రమములో ఏకీభవించు సభ్యులతో ఒకసంయుక్త ఫ్రంటును తరువాత ఏర్పాటు చేస్తుందిఅని సమావేశంలో సూచించారు- ఎవరైనా పి- ఎస్- పి- ద్వారా ఎన్నికలకు నిలబడువారు ఉన్నట్లయితే ఏప్రిల్ 30 వ తేదీలోపుగా సివిల్ బోర్డును కలువవలెను-

---

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)
ఆదివారం, ఏప్రిల్ 22

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 6-55 కార్యక్రమ వివరణ 7-00 కె. వా 7-15 కర్ణాటక సంగీత పాఠం నిర్వహణ: ఉపద్రష్ట కృష్ణమూర్తి, 7-30 హిందూస్థానీ సంగీత పాఠంనిర్వహణ: ఎమ్. ఆర్. గౌతమ్, 7-45 క- వా, 8-00 అం- వా, 8-15 హిం. వా, 8-30 ఆహో బహో-పిల్లల కార్యక్రమము (హిందీ, ఉర్దూ) 9-15 బాల వినోదంశబరి నాటిక మంథర మాయ మాటలు శిశోమణి రామాయణ కథ ప్రఖ్యాత విజ్ఞాన వేత్తల గాథలు: న్యూటన్ బృందగానము ఉత్తరాల పెట్టె బాలగోష్ఠి 10-00 అఖిల భారత సంగీత కార్యక్రమం, శాస్త్రీయసంగీతము (ఢిల్లీనుండి రిలే) అంబాదాస పంత్: పభ్ వాజ్ పన్నాలాల్ ఘోష్: వేణువు 11-30 ఝులకి యాద్ వినోద కార్యక్రమము (హిందీ) నిర్వహణ: వినోద్ శర్మ 12 00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రపట్ గీ (రి), 12-50 మ. వా, 1-00 ఎస్. ఆర్. జోషీ: ఖయాల్ 1-30 యుగళ గీతాలు (రి) 1-50 కె. వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5- 30 ఎస్. ఆర్. జోషీ: ఖయాల్ 5-45 అబ్దుల్షకూర్: ఘజల్, గీత్ 6-00 మరాఠీలో కార్యక్రమము, 6-30 భక్తిభావ్ (రి), 6 40 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామసీమ గీతావళి: ఎన్. నాగేశ్వరరావు, 7-00 తె వా; 7-15 గ్రామసీమ రాగి సంయుక్త బుర్రకథ వాతావరణ నూదన 7-45 హెచ్. నారాయణాచారి: భజన్, 8-00 భారత రష్యా దేశముల మైత్రీక్రమము ప్రసంగము 8-15 వాద్యత్రయి: వీణ, వయోలిన్, వేణువు 8-30 నేటి నవనవ్యలు ఢిల్లీనుండి రిలే 8-45 కె. పుష్పరామానిస్నే నమ్మినవారము - మోహన (ఆది) వ్యాగరాజ 9-00 అం. వా; 9-15 ఉ- వా, 9-30 రసమయి పండితారాధ్య చరిత్రలోని విశిష్ఠవిషయవిజ్ఞానము ప్రసంగము (మద్రాసు నుండి రిలే) 9-45 కె. పుష్ప, 10-30 ప్రసార సమాప్తి.

కాశ్మీర్‌పై పాకిస్తాన్ వైఖరి

టర్కీ, ఇరాక్, ఇరాన్‌ల సమర్థన

కరాచీ, ఏప్రిల్ 20

టెహరాన్‌లోనమావేశమౌతున్న టర్కీ, ఇరాక్, ఇరాక్ ప్రధాన మంత్రులు కాశ్మీర్ విషయమై పాకిస్తాన్ తీసుకొన్న వైఖరిని బలపరిచినట్లు రేడియో పాకిస్తాన్ నేడు ప్రకటించినది.

అమెరికా విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి లాయ్ హెండర్సన్ కూడ కాశ్మీర్‌పై పాకిస్తానీ వైఖరిని బలపరిచినట్లు రేడియో పేర్కొన్నది.

బాగ్దాద్ ప్యాక్టు కౌన్సిల్ పరిమిత సమావేశం కాశ్మీర్ సమస్యను కూడ పరిశీలించినదట. అయితే ఈ రహస్య సమావేశంలో పాల్గొన్న దేశాలను రేడియో పేర్కొనలేదు. కౌన్సిల్ సమావేశంలో కాశ్మీర్ సమస్యను చర్చించరాదని బ్రిటన్ అభిప్రాయపడింది.

బాగ్దాద్ ప్యాక్టు కౌన్సిల్ తరువాత సమావేశం వచ్చే సంవత్సరం జనవరిలో కరాచీలో జరుగుతుంది.

సెంట్రల్ రైల్వే టెండర్లు
స్టోర్సు అమ్మకము

1. ఈ క్రింది వాటికి టెండర్లు కోరబడుచున్నవి.
2. టెండరు ఫారములు బాంబె వి. టి. యందున్న కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు వారి కార్యాలయము నుండి గాని లేక అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు, జనరల్ స్టోర్సు డిపో, మెట్టుగూడ వారి కార్యాలయము నుండి గాని టెండరుఎదుట నమోదుచేయబడిన దాని ఖరీదు మణియార్డరు ద్వారాగాని లేక నగదుగాని చెల్లించిన పొందగలరు. ఈ పైకము వాపసు యివ్వబడదు,

టెండరు నెంబరు	స్టోర్సు యొక్క పూర్తి వివరములు	చెల్లించవలసిన ఎర్నెస్టు పైకము	టెండర్లు తెరుచు సమయము తేది	టెండరు ఫారము ఖరీదు.
సేల్సు/ఎ/1956/ 6	లాలగూడ వర్క్‌షాప్ యందున్న పనికిరాని వ్యాగనులు.	టెండరు పెట్టిన వస్తువులు లేక సామానుల ఖరీదులో 10 % గరిష్ట మొత్తము రు. 5000/- వరకు.	3-5-1956 సా॥ 3-0 గం॥	రు. 2/- ఫారమునకు
సేల్సు/ఎ/1956/16	పాతవి మరియు పనికిరాని సామానులు- ఎలుకబోనులు; ఈగలు ముసరకుండా ఆపుదలచేయు వలలు; చులకగా కొలిచుటకు; మోటారు పంపు, డైన మొకటింగ్ యంత్రము పైకము భద్రపరచుటకు ఇనుపపెట్టెలు; టపా పెట్టెలు; వివిధ సైజులలో కోసినపీపాలు; వివిధసైజుల కంటైనర్లు; ఇనుపకడువలు; ఖాళీ సిరాజాడీలు; టార్చిలైట్లు; లోహములు లేక లోహములతో చేయబడిన చేపులు ఇవి యన్నియు మెట్టుగూడ జనరల్ స్టోర్సుయందు గలవు.	డిటో	7-5-1956 సా॥ 3-0 గం॥	డిటో
సేల్సు/ఎ/1956/17	పరిశ్రమల సంబంధమైన ముక్కలు ఇనుప పీపాకట్లు; ముడతలుగా చేసిన రేకులు కైరు. మెట్టుగూడ జనరల్ స్టోర్సు వద్ద.	డిటో	10-5-56 సా॥ 3-0 గం॥	డిటో
సేల్సు/ఎ/1956/18	పాతవి పనికిరాని స్టోర్సు- ఉపకరణముల ముక్కలు; బొగ్గు బరువులు ఎత్తిదింపుటకు ఉపయోగించు కొయ్యనిచ్చెనలు; డబ్బా ఆఫీసుపెట్టెలు, పారిశ్రామిక చికిత్సపెట్టెలు; చులకనైన కొలిమలు; గోడ గడియారములు; టైమ్ ఫీసులు; గడియారములు; ఇనుపరాళ్ళు; వి. జి. తాళములు; కైలుపెట్టెలలో ఇమడ్చబడు చేతులు కడుక్కునే బేసిన్లు (టాంకులతో సహా) సైకిళ్ళు; ఖాళీసీసాలు బట్టలు లావుతాడు. మెట్టుగూడ జనరల్ స్టోర్సు డిపో వద్ద.	డిటో	14-5-56 సా॥ 3-0 గం॥	డిటో

నేటి రాత్రి నేటి రాత్రి
అగ్నికణములవంటి పాటలు. ప్రకాశమైన దృశ్యములతో భారతదేశపు స్త్రీ నృత్యము ప్రకటించిన గాథ.

యం. యస్. గిటివారి
'మహాసతి సావిత్రి'
తా॥ నిరూపరాయ్, మహిపాల్, ఉమాకాంత్, అంజలీదేవి, యస్. యస్. తిపాతి.
ప్రభాత్ హైద్రాబాద్. చిత్ర సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు:- 3-30, 6-30, 9 30 గం॥
(Trupix) ఫిలిమ్ షో రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి
భారతాధ్యక్షునిచే ప్రథమబహుమానము పొందిన చిత్రం
కథలోను- డ్రామాలోను- భావములలోను చాల గొప్ప చిత్రమని చూచినవారు చెప్పుచున్నారు.

"విధి విలాసము" (తమిళము)
తెలుగు వ్యాఖ్యానముతో.
తా॥ నాగయ్య, యస్. వరలక్ష్మి, పద్మిని, సివాజి, గణేశన్.
నేడు 2-30 గంటలకు చూడండి.
రాజేశ్వర్ సికింద్రాబాద్.
చక్రియా రిలీజ్.
Trupix

సెంట్రల్ రైల్వే

తొండల గోపవరము
అవినాగారము,
పందిళ్ళపల్లి స్టేషనులను
తెరుచుట.

డోర్నకల్లు- విజయవాడ సెక్షన్ మీద, మధిర- యెట్టుపాలెం మధ్య ఉన్న తొండల గోపవరము స్టేషను, బోనకల్లు- మధిరమధ్యఉన్న అవినాగారము స్టేషను, ఖమ్మంమెట్టు- చింతకాని స్టేషనుల మధ్యఉన్న పందిళ్ళపల్లి స్టేషను, ప్రయాణీకులు, వారి సామానులు ఈ స్టేషను నుండి ఈ రైల్వేమీదఉన్న అన్ని స్టేషనులకు మరియు ఈ రైల్వేమీద ఉన్న అన్ని స్టేషనుల నుండి ఈ స్టేషనుకు లోకల్ బుకింగ్ కొరకు తెరువబడిన వని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

ప్రకటన

ఉచితముగా ప్రసిద్ధమైనచికిత్స

మా దగ్గర కుక్క, పిచ్చి కుక్క, పాము, ఎలుక, మరియు చుండెలుక కాటుకు పుచితముగా చికిత్స జరుగును. ఒకవేళ్లయెవరికైన పాము కరచిన మరియు అతడు స్పృతి తప్పియున్న "లక్ష్మణసింగ్ ఒట్టుకలడు. విషము దిగవలయును అని ఒట్టుపెట్టవలయును. ఈ విధముగా మూడు సార్లుఅనవలయును వెంబడే కాలము నిర్ణయించవలయును. అనగా ఒక మానము, రెండు మానములు అని నిర్ణయించిన కాలములోనే పాముకరచిన వారి పేరు, వయస్సు, కరచిన కాలము జరియు విలాసము కార్డు ద్వారా తెలియజేయవలయును అట్లు చేయనియెడల నష్టము కలుగును. కుక్క ఎలుక చుటుకు వరునగా మూడు రోజులు మంతరించిన నీరు త్రాగవలయును. ఈ విలాసముపై రాసవలయును. ఇట్లు.

ఠాకూర్ లక్ష్మణసింగ్

విలాసము: ఠాకూర్ లక్ష్మణసింగ్ వ॥ చందర్ సింగ్ జాత పాలమూరు పోస్టు, జిల్లా మహబూబ్ నగర్.

రచయితలకు సూచన

వార్తలు పంపువారు "సంపాదకులు గోలకొండ పత్రిక" అనివ్రాయక కార్యాలయోద్యోగుల పేర్లతో పంపుచుండుటచాలదినములనుండి గమనించుచున్నాము. ముందునుండి సంపాదకులు గోలకొండ పత్రిక అను చిరునామాకు మాత్రము వార్తలు పంపగలరు. మా కార్యాలయ వ్యక్తులపేర పంపవలదని కోరుచున్నాము. ఆఫీసుకు సంబంధించిన వ్యవహారములకు ఉత్తర ప్రత్యుత్తరములు మేనేజరు పేర జరుపగలరు.

మేనేజరు
గోలకొండ పత్రిక.

మైసూరు మంత్రి రాజీనామా ఆమోదం

బెంగుళూరు, ఏప్రిల్ 19

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కాంతరాజయ్య పరిశ్రమల మంత్రి శ్రీ హెచ్. ఎం. చెన్నబసప్ప రాజీనామాను అంగీకరించారు.

రాష్ట్ర శాసనసభకు శ్రీ చెన్నబసప్ప ఎన్నికను రద్దుచేయడంవలన ఈ రాజీనామా జరిగింది.

పక్షవాతములకు

బోసు రోడ్డు తెసాలా * 8.బార్బటి రోడ్డు మదమ్రసు-10.

నేటిరాత్రి నేటిరాత్రి

ఝునక్ - ఝునక్ - పాయల్ బాజేలో ప్రఖ్యాతి వహించిన
గోపీకృష్ణ నృత్యములు.
సి. ఎమ్. త్రివేది 'పన్నా'
సమర్పించు.
తా॥ పూర్ణిమ, రూప్‌మాల, చంద్రశేఖర్, కమల్, సఫ్రి, తివారి, మారుతి.
స్టేట్ హైద్రాబాద్ మినర్వా సికింద్రాబాద్.
జి యస్ మల్లేపల్లి
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
(Trupix) డొమినియన్ ఫిలిమ్ రిలీజ్-

11 వ మహత్తర వారము
సున్ని ఆర్ట్ ప్రొడక్షన్స్
'ఉడన్ ఖటోల'
తా: దిలీప్‌కుమార్, నిమ్మి, సూర్యకుమారి, ఆగ, జీవన్, రూప్‌మాల, టమ్‌టమ్.
సంగీతము:- నౌషాద్:
ప్యాలెస్ హైద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30, గం॥
(Trupix) సికింద్రాబాద్ పిక్చర్ సర్క్యూట్ విడుదల.

నటిరాత్రి నటిరాత్రి

నరసు స్టూడియోస్
'భలేరాముడు'
(తెలుగు)
డైరెక్షన్: వేదాంతం రాఘవయ్య.
తారలు:- * నాగేశ్వరరావు * సావిత్రి
* రేలంగి * సి. ఎస్. ఆర్. * చదం * గిరిజ
* గుమ్మడి * సీత మున్నగు వారు.
సాగర్ ప్యారడైజ్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
రాజశ్రీ రిలీజ్.
Cima మార్కండేయ వరంగల్.

నేటిరాత్రి 4 వ మహత్తర వారము నేటిరాత్రి

భరణీ వారి...
చింతామణి (తెలుగు)
తా॥ భానుమతి, ఎన్. టి. మారావు, రేలంగి, రంగారావు, జమున, గుమ్మడి
దీపక్ మహల్
హైద్రాబాద్.
అజంతా
సికింద్రాబాద్.
రాజరాజేశ్వరి
వరంగల్.
నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥
(Cima.) ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.

గ్రామ వార్తలు

కొత్తగూడెం డివిజన్‌లో భూమి తనఖా బ్యాంకును ఏర్పాటు చేయాలని అభ్యర్థన

శిరిపురం, ఏప్రిల్ 18

ఇల్లెందు తాలూకా ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ చారుమండ్ల రంగారావుగారు ఈ క్రిందివిధముగా తెలుపుచున్నారు:

"కొత్తగూడెం డివిజనులో గల యిల్లెందు, పాల్వంచ, బూర్గంపాడు తాలూకాలలోని ప్రజలు కడు బీదవారన్న సంగతి సర్వజనవిదితమే. ఈ డివిజనులో హైద్రాబాదు భూసంస్కరణలు అమలు జరుపుటతో సెక్షన్ 38 ప్రకారము వేలాదిరైతులు పట్టేదారులుగా మారిరి. వీరు పట్టేదారుకు ప్రభుత్వము నియమించిన సొమ్ము చెల్లించవలసియున్నది. ఇట్టి సొమ్ము చెల్లించుటకు వీరి యొద్ద ఆర్థికస్తోమత అనలులేదు. గనుక ప్రభుత్వము యీబీద ప్రజలయందు దయచూపించి ఖమ్మము డివిజనులో నియమించిన ప్రకారముగా యీ డివిజనులోకూడా భూమి తనఖా బ్యాంకును ఎంతత్వరలో నిర్మిస్తే అంత ప్రజలకు మేలు కలుగునని ఆశిస్తూ వెంటనే స్థాపించవలసినదిగా నుకోచున్నారు."

భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక

భువనగిరి, ఏప్రిల్ 18

భువనగిరి భారత్ టాకీసు సినిమాలో 10-4-56 మంగళవారంనాడు 4గంటలకు భువనగిరిపట్టణ కాంగ్రెసు అధ్యక్షపదవికి ఎన్నికలు జరిగినవి. డి. వీరయ్యగారు 25 ఓట్లతో ఎన్నికైనారు. ఇతనితో పోటీ చేసిన పి. హనుమంతరావుగారు ఓడిపోయినారు. వీరికి 9ఓట్లు వచ్చినవి

హిందీ ప్రేమీ మండలి

పెద్దముంగవళరం, ఏప్రిల్ 18

15-4-56 సాయంత్రం పెద్దముంగళవరం గ్రామంలో హిందీ అభిమానుల సమావేశము జరిగినది. శ్రీ అంజిరెడ్డిగారు అధ్యక్షత వహించిరి. పలువురు హిందీ నేర్చుకొనవలసిన అవసరమునుగురించి ఉపన్యసించిరి. ఈ గ్రామములో ఆగస్టు మాసమున జరుగబోవు దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి ప్రారంభిక పరీక్ష ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాషలకు పరీక్షాకేంద్రము నెలకొల్పబడినది.

హిందీ ప్రచార కార్యక్రమమును నడుపుటకుగాను క్రింది సభ్యులతో హిందీ ప్రేమీమండలి కార్యవర్గము ఎన్నుకొనబడినది.

అధ్యక్షుడు: శ్రీ పి. అంజిరెడ్డి కార్యదర్శి, శ్రీ కె. గణేశ్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ టి. రంగయ్య. కోశాధ్యక్షులు, శ్రీ వెంకటస్వామి, సభ్యులు, శ్రీములా రెడ్డి, శ్రీ లక్ష్మారెడ్డి.

వరంగల్ గ్యాంగ్ మజ్దూర్ సభ అభ్యర్థన

వరంగల్, ఏప్రిల్ 18

గ్యాంగ్ మజ్దూర్ సభ వరంగల్ శాఖ గ్రాట్యుయిటీ మున్నగువాటి విషయమై ప్రభుత్వం తన హామీలను వమ్ముచేసినందుకు విమర్శించినది.

గత వారంలో జరిగిన సర్వసభ్య సమావేశం తమ యిబ్బందులన్ని తీర్చడంలో కార్మికశాఖ నిర్లక్ష్యవైఖరి పట్ల ఆందోళనను వ్యక్తంచేసింది.

(యు- పి. ఐ-)

ఇదివరలో ఎన్నడూ
ఇప్పుడు శ్రేష్ఠమ నాణ్యమైనవి మీరు ఎన్నుకొనవచ్చును
కట్ పీసెస్
ట్వీడ్- సిల్కు- కాటన్.
ప్రతిమనుజునిఅభిరుచి, అందుబాటులోఉన్న అనేకరకములు
ఆర్. పి. వర్మ
బట్టల దుకాణము.
పత్తర్‌గట్టి టప్పాఖాన ఎదుట.
హైదరాబాద్.
A.A.

8 వ అద్భుత వారము.
భగవాన్ బ్రదర్స్ వారి
'భాగమ్-భాగ్'
తారలు: కిషోర్‌కుమార్, శశికళ, స్మృతిబిశ్వాస్, భగవాన్, బద్రిప్రసాద్, తివారి.
జమ్‌జుద్ మహల్ కమల్
హైద్రాబాద్. హైద్రాబాదు.
ప్యారమౌంట్ సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
(Turpix) (జి. యఫ్. డి. రిలీజ్.)

హైదరాబాద్ గవర్నమెంటు
డైరెక్టర్, ఫుడ్ అండ్ సివిల్ సప్లయిస్ కార్యాలయం

తేది 18-4-1956

ప్రకటన

సివిల్ సప్లయిస్ శాఖయొక్క నగరపు గోదాములలో జోనెండి, చెడిపోయిన ధాన్యముల స్టాకులు డైరెక్టర్ ఫుడ్ అండ్ సివిల్ సప్లయిస్ స్టేషనరోడ్, హైదరాబాద్ (ద) వారి కార్యాలయము నందు 1956 సం॥ ఏప్రియల్ 28 వ తేదీన ఉదయం 10-15 గంటలకు బహిరంగ వేలము చేయబడును. ఈ క్రింద చెప్పబడిన స్టాకులన్నియు సుమారువే.

యస్. సి. యస్.

నరకు	బస్తాలు	పల్లాలు	కేజ్లు
1. కిచిడి బియ్యము	31	17	6
2. జొన్నలు (మిలో)	11	4	75
3. కోండా	185	122	107
4. మొక్క జొన్నలు	2	...	110
5. కంది పొట్టు	1	...	82
6. కంది పప్పు	21	15	35
7. కందులు	7	4	100
8. మెరికలు	239	...	...
9. చెడిపోయిన బియ్యం	575	478	40

యన్. సి. కె.

1. బియ్యం బి- పి- టి	3 బస్తాలు
2. జొన్నలు తెల్లవి	10 ,,
3. జొన్న నూక (మిలో)	65 ,,
4. కోండా	14 ,,
5. జొన్నలు (మిలో)	1 ,,
6. ఉడికించిన బియ్యం	7 ,,
7. బియ్యం నన్నవి	1 ,,
8. బియ్యం డొడ్డువి	1 ,,
9. గొట్టె బియ్యం	1 ,,
10. గోధుమలు	1 ,,
11. జాజ్రా	1 ,,
12. పెసలు	1 ,,
13. మొక్క జొన్నలు	1 ,,
14. డొడ్డు బియ్యపు నూక	4 ,,

సికింద్రాబాద్

బియ్యం	14 బస్తాలు

సివిల్ సప్లయిస్‌వారి చీఫ్ అకౌంట్సు ఆఫీసువారి కార్యాలయములో బి-జి రు 200/-లు ముందుగా డిపాజిట్టుచేయని వ్యక్తులకు బహిరంగ వేలములో పాటపాడుటకు హక్కులేదు. డిపాజిట్టు చేసిన రసీదును కనపరచిన వ్యక్తులు మాత్రమే ఈ వేలంలో పాల్గొనుటకు అంగీకరించబడుదురు. డిపాజిట్టు పైకము 1956 సం॥ ఏప్రిల్ 28 తేది ఉదయం 10 0 గంటల వరకు తీసుకొనబడును.

కొనగోలు దారుగా ఎంచబడినవ్యక్తి ధాన్యము ఖరీదులో నాల్గవవంతు వేలం పాటకొట్టి చేయబడిన వెంటనే చెల్లించవలెను. లేని యెడల స్టాకులు వెంటనేగాని లేక తదుపరిగాని వేలం చేయబడును లేక అమ్మబడును. నష్టమునకుగాని లేక తగ్గుదలకుగాని కొనినవారు బాధ్యులు.

స్టాకులు సివిల్ సప్లయిస్ శాఖయొక్క నగరపు గోదాములలో తనఖా చేయవచ్చును. అక్కడ ఉద్యోగులు తనఖా నమోదాయములు చేయుదురు. కారణములు ముందుగా తెలుపకుండా వేలంపాడి పాటగించుటగాని లేక ఎక్కువ పాటదారుని పాట నిరాకరించే అధికారము డైరెక్టర్ సివిల్ సప్లయిస్ వారికి కలదు.

వేలంయొక్క పూర్తి వివరములు డైరెక్టర్ ఫుడ్ సివిల్ సప్లయిస్ హైద్రాబాద్ (ద) వారి కార్యాలయమునుండి స్వయముగా పొందగలరు.

సం॥
డైరెక్టర్ ఫుడ్.

హైద్రాబాద్ పురపాలక సంఘం
(ఆరోగ్య శాఖ)
1956-57 సంవత్సరమునకు టెండర్ల పిలుపు

కుష్ఠు దవాఖాన, మరియు ఆరు శిశుసంక్షేమ కేంద్రముల ఉపయోగమునకు ఆహారపదార్థములు మరియు ఇతర వస్తువులు 1956 సం॥ మే 1 వ తేది నుండి, 1957 సం॥ మార్చి ఆఖరువరకు సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అందవా చేయబడిన మొత్తములు ఈవిధముగా ఉండును

1. కుష్ఠు దవాఖాన	ఆహారములు	10,000
	ఇతర వస్తువులు	500
2. శిశు సంక్షేమకేంద్రములు	ఆహారములు	3,000

టెండర్లు వేర్వేరుగాని లేక కలిపి గాని వంపవచ్చును. సేల్సు టాక్సు కలుపుకొని రేట్లను భారతదేశపు నాణ్యములో చెప్పవలెను.

ప్రతి టెండరుకు 2% చొప్పున ఎర్నెస్టుమనీ హైద్రాబాద్-(ద) దారుషఫాలో ఉన్న హైద్రాబాద్ పురపాలకసంఘ ట్రెజరీలో డిపాజిట్టు చేయవలెను- చెక్కులు అంగీకరింపబడవు- ట్రెజరీ రసీదు సీల్డు టెండరుతో జతపరచి ఈ క్రింద సంతకము చేసినవారికి 1956 సం॥ ఏప్రియల్ 28 వ తేదీన గాని లేక అంతకుముందుగాని మధ్యాహ్నము 1-0 గంట లోపు అందచేయవలెను- ఆ తేది తరువాత వచ్చిన టెండరు అంగీకరింపబడదు- మిగతా వివరములు హైద్రాబాద్ పురపాలకసంఘ ఆరోగ్యశాఖ నుండి తెలిసికొనగలరు-

సం॥ కమీషనర్.

మానవకోటికి విశ్వాసము ముఖ్యమైనది.
నవకళ నికేతన్ వారి
"దసర"
తారలు - నిరూపరాయ్, రూప్‌కుమార్, గోప్, జాగిర్‌దార్ గజానన్, యస్. యన్. త్రిపాఠి, రూప్‌లక్ష్మి, యశోధరకట్జు.
దర్శకత్వం: చతుర్భుజ్ దోసి. సంగీతము: యస్. దత్తా.
తదుపరి మార్పు:- రాయల్ అండ్ క్రిష్ణ
హైద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥ రాజశ్రీ రిలీజ్.
Cima

Edited printed Published by N- Narotham Reddy M.A. at the Golkondapublications Ltd Hyderabad